## తన భూమికోసం వార్త రిపోర్టర్ ఆత్మహత్య యత్నం..

కోటి 12 లక్షలు తీసుకొని పెద్దమనుషులు మోసం చేశారని ఆరోపణ..
మరణానంతరం ఆ డబ్బు తన కుటుంబానికి ఇప్పించాలని సూసైడ్ నోట్

వివరాలు 2 పేజీలో




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 12, జూన్ 2025 16 పేజీలు

















# తన భూమి కోసం వార్త రిపోర్టర్ ఆత్మహత్య యత్నం..

- కోటి 12 లక్షలు తీసుకొని పెద్దమనుషులు మోసం చేశారని ఆరోపణ
- మరణానంతరం ఆ డబ్బు తన కుటుంబానికి ఇప్పించాలని సూసైడ్ నోట్
- నాగేశ్వరరావు ప్రసాద్ ఆరోగ్యం విషమంగా ఉందని తెలిపిన ఆసుపత్రి వర్గాలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పెద్ద మనుషుల ముసుగులో కొంతమంది ఏకంగా వార్త రిపోర్టర్‌నే మోసం చేశారు... కొన్ని సంవత్సరాల క్రితం ఒక సంఘానికి సంబంధించిన భూమి 42 ఎకరాలు రిపోర్టర్ నాగేశ్వర వరప్రసాద్ కొనుగోలు చేసి ఒక కోటి 12 లక్షలు చెల్లించాడు... ఆ భూమిని అతనికి అప్పజెప్పవలసిన వ్యక్తులు కొందరు పెద్దమనుషులు కలిసి వేరే వ్యక్తులకు అమ్ముకున్నారు... తనకు ఇవ్వవలసిన భూమిని మోసపూరితంగా వేరే వారికి అమ్ముకోవడం దారుణమని తన భూమి కోసం అనేక పర్యాయాలు వారి వద్దకు తిరిగాడు... తాను చెల్లించిన ఒక కోటి 14 లక్షలు తిరిగి తనకు చెల్లించాలని కోరిన వారు ఇటు డబ్బు చెల్లించలేదు ఆ భూమిని అతనికి ఇవ్వకుండా వేరే వారికి అమ్మేసుకున్నారు.... దీంతో ఇబ్బందులు పెట్టే ఆ పొలం వద్దనే బుధవారం నాగేశ్వరావు వరప్రసాద్ ఆత్మహత్య ప్రయత్నం చేశాడు.,. ఈ సంఘటన ఈ ప్రాంతంలో కలకలం రేపింది... తనను ఇబ్బందులకు గురిచేసి మోసం చేసిన వారే తన చావుకు కారణం అని, తన మరణానంతరం తన కుటుంబానికి ఆ భూమి కోసం చెల్లించిన డబ్బును అందజేయాలని సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు.. పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయిమెట్పల్లిమండలంలోని చౌలమద్ది గ్రామానికి చెందిన ఓ సంఘం కు చెందిన భూమి ని కోరుట్ల పట్టణానికి చెందిన కథలాపూర్ వార్త విలేఖరి వనతడుపుల నాగేశ్వర వర ప్రసాద్ సంఘం పెద్దమనుషుల వద్ద గత కొన్ని ఏళ్ల క్రితం భూమి కొనుగోలు చేయగా..అట్టి భూమిని సదరు పెద్దమనుషులు వేరొకరికి అమ్మి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదనతో చౌలమద్ది లో సదరు పొలం వద్ద బుధవారం ఉదయం పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు.వివరాల్లోకి వెళితే.. బాధితుడి వద్ద లభించిన,ముందు గానే వ్రాసుకున్న సూసైడ్ నోట్ ఆధారంగా..చౌలమద్ది గ్రామానికి చెందిన మహేష్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,రాంరెడ్డి,లింగారెడ్డి,రాజేస్వర్ రెడ్డి అనే పెద్దమనుషులు ద్వారా 42 ఎకరాల భూమిని కొనుగోలు చేసి,వారికి విడతల వారిగా మొత్తం భూమి కోసం రూ.1 కోటి 12 లక్షలు డబ్బులు చెల్లించానని పేర్కొన్నారు.కానీ అట్టి భూమిని పై వ్యక్తులు తన పేరిట రిజిస్ట్రేషన్ చేయకుండా,వేరొకరికి అమ్మి వేశారని..ఈవిషయమై వారిని ఎన్ని సార్లు అడిగినా డబ్బులు ఇవ్వకుండా,భూమి ఇవ్వకుండా పట్టించుకోకపోవడంతో,భూమి మీద వెచ్చించిన డబ్బులకు వడ్డీ పెరగడంతో విసుగు చెంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వరప్రసాద్ సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు.కాగా బాధితుడు జగిత్యాలలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడని,48 గంటలు గడిస్తే ఆరోగ్య పరిస్థితి తెలుస్తుంది అని డాక్టర్లు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈవిషయమై మెటుపల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ ను వివరణ కోరగా...భూమి అమ్మకం వివాదంలో ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం పిర్యాదు అందలేదని,పిర్యాదు వస్తే కేసు నమోదు చేస్తామని అన్నారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ సోదాలు

### - నీటిపారుదల శాఖ ఇంజినీర్ నూనె శ్రీధర్ ఇళ్లలో తనిఖీలు

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

నీటిపారుదల శాఖ ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు భారీ స్థాయిలో సోదాలు నిర్వహించారు.బుధవారం ఏకకాలంలో 12 చోట్ల శ్రీధర్‌కు సంబంధించిన నివాసాలు, బంధువుల ఇళ్లపై దాడులు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్ లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాలు హైదరాబాద్, కరీంనగర్,సిద్దిపేట ప్రాంతాల్లో కొనసాగాయి..శ్రీధర్ ప్రస్తుతం ఎస్ఆర్ఎస్పి (శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్) పరిధిలో డివిజన్8లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు.ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బుధవారం కరీంనగర్ లోని భాగ్యనగర్ లోని సాయిబాబా టెంపుల్ సమీపంలో, ఆర్టీసీ వర్క్‌షాప్ ఎదురుగా ఉన్న వీధిలోని శ్రీధర్ నివాసంలోనూ అధికారులు తనిఖీలు నిర్వహించారు.ఏసీబీ సోదాలు కొనసాగుతుండగా,పూర్తి సమాచారం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## ఓదెలలో గో వృషభ కళ్యాణం

### ముఖ్యఅతిదులుగా పర బ్రహ్మానంద గిరి స్వాములు

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రం లో కోదండరామాలయంలో బుధవారం రైతులు గో వృషభ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పంచముఖ హనుమాన్ పీఠం కరీంనగర్ నుండి పరబ్రహ్మానందగిరి స్వాములు పాల్గొని ప్రత్యేక పూజలతో పాటు గోవులకు కళ్యాణం జరిపించినారు ఈ సందర్భంగా పరబ్రహ్మానందగిరి స్వామి మాట్లాడుతూ గోమూత్రంలో రోగ నిరోధక శక్తి ఎంతో ఉందన్నారు ఇంటింటికి ఒక గోవును పెంచాలని ఆక్సిజన్ ను తీసుకొని ఆక్సిజన్ ను వదిలిపెట్టే ఏకైక జంతువు గోవు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పేదరికంలో ఉన్న కుటుంబాల తల్లిదండ్రులు కూతురు పెళ్లి చేయని పరిస్థితిలో ఉంటే పెళ్లికి తన వంతుగా భోజన వసతి కల్పిస్తామన్నారు. అనంతరం పరబ్రహ్మా నందగిరి స్వామివారిని ఘనంగా సన్మానించినారు రైతులందరూ ఆలయ ఆవరణలో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపీటీసీ బోడకుంట లక్షి ౖ చిన్న స్వామి, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల కుమార్, బోడకుంట రామచంద్రం, బొంగోని మొండయ్య, ఏం బాడీ మల్లేష్, రామినేని కొమురయ్య, ఏంబాడీ సమ్మయ్య, హిందూ వాహిని కార్యకర్తలు, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### -డీఈఓ రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా మౌలిక వాసనతో పాటు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందజేయాలని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారుబడికి వేళాయె"" రేపటి నుండి బడులు పునః ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని మండలాల విద్యాధికారులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కేజీబీవీఎస్ఓ లకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లకు వారం ముందు నుండే పాఠశాలల సన్నద్ధతకు తీసుకోవలసిన చర్యలు అమలు చేయవలసినటువంటి కార్యాచరణను ముందుగానే సూచించడం జరిగింది. ఆరు ఆరు నారు కలెక్టర్ గారు రివ్యూ కూడా ఎంఈఓ లకు జిల్లా అధికారులకు కూడా తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలల పరిసరాలను తరగతి గదులను వంటగదులను తరగతి గదిలోని ఐఎఫ్పి లను తాగునీటి వసతులను వాష్ రూమ్ ఏరియాలను అన్నింటిని శుభ్రంగా ఉండేలా చర్యలు గైకోవాలని తెలిపినైనది కిచెన్ గార్డెన్లను కూడా పెంచుటకు సూచనలు చేయనైనది. శిథిలావస్థలో ఉన్న తరగతి గదిలోకి ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులను అనుమతించరాదని సూచించనైనది పాఠశాలల పున ప్రారంభం రోజు నుండే యూనిఫాంసు ,టెక్స్ట్ బుక్స్, నోటుబుక్కులు విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు ముందుగానే పాఠశాలలకు సరఫరా చేయనైనది. విద్యా సంవత్సరానికి ఆరంభానికి ముందుగానే వేసవి సెలవులలో ఉపాధ్యాయులందరికీ కెపాసిటీ బిల్డింగ్ పై ప్రాథమిక స్థాయి మరియు ఉన్నత స్థాయి పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులందరికీ సబ్జెక్టుల వారిగా ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శిక్షణ పొందినటువంటి ఎస్ఆర్పి ల ద్వారా అందించినది.

## ఈదురుగాలులతో నిలిచిన విద్యుత్తు సరఫరా

### -రాత్రంతా అంధకారం లో లక్షీ ౖపూర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ఈదురు గాలులతో కూడిన వర్షం కురవటం వల్ల గొల్లపల్లి మండలం లోని లక్షీ ౖపూర్ లో మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విద్యుత్తు సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రంగధాముని పల్లె సబ్ స్టేషన్ నుండి లక్షీ ౖపూర్ గ్రామానికి విద్యుత్ సరఫరా అవుతుండగా మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి విద్యుత్తు సరఫరా నిలిచి పోయిందని గ్రామస్తులు తెలిపారు. మహిళలు ,చిన్న పిల్లలు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. అధికారులు స్థానికంగా లేకపోవడం వల్ల విద్యుత్తును ఉదయం వరకు పునరుద్ధరించలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు చిన్నపాటి వర్షానికి కూడా నిత్యం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.విద్యుత్ సిబ్బంది స్థానికంగా ఉండేలా చూడాలన్నారు.వర్షానికి పిడుగు పాటు వల్ల ఇన్సులేటర్లు చెడిపోయాయని మరమ్మతులు చేసి విద్యుత్తు సరఫరా ను పునరుద్ధరించామని ఏ ఇ మధు అన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసి జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు మొదటిసారి రాగా మొక్కను అందజేసి,గజమాల తో ఘన స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో ఉండేలా ప్రయత్నం చేస్తాం...జనాభా కి తగినట్టు చట్ట సభల్లో హక్కు ఉండాలని కాంగ్రెస్ పార్టీ అండతో చిన్న కార్యకర్త స్తాయి నుండి మంత్రి గా ఎదగడం కాంగ్రెస్ తోనే సాధ్యం..రాహుల్ గాంధీ ఆదేశం తో రాష్ట్రం లో రేవంత్ రెడ్డి గారు బీసీ కులగణన నిర్వహించారు.దేశంలో ఎక్కడాలేని విదంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు..59 వేల మంది నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాల కల్పన..జగిత్యాల నియోజకవర్గానికి రోల్లవాగు,మెడికల్ కాలేజీ,ఇతర అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతుగా సహకారం ఉంటుంది.పాల్గొన్న కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు,నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను గజమాలతో స్వాగతం పలికిన మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసి జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు మొదటిసారి రాగా మొక్కను అందజేసి,గజమాల తో ఘన స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్న కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు,నియోజకవర్గ ముఖ్య నాయకులు, మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

### మండల విద్యాధికారి టి.సురేందర్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాధికారి టి.సురేందర్ కుమార్ విద్యార్థులను తల్లిదండ్రులను ఒక ప్రకటనలో కోరారు. పెద్దపల్లి మండలంలో లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్, బచ్‌పన్, లిటిల్ క్రేయాన్స్ పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి ఎలాంటి గుర్తింపు లేదని ఆయన స్పష్టం చేశారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు, పెద్దపల్లి పట్టణంలో 3 ఉన్నత పాఠశాలలు, 3 ప్రాథమికోన్నత పాఠశాలలు, 9 ప్రాథమిక పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలను కాదనుకొని ఎవరైనా విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తే ఆ పాఠశాలకు ప్రభుత్వ అనుమతి ఉందా లేదా అని ఒకసారి చెక్ చేసుకోవాలని, ఫీజు వివరాలు కూడా తెలుసుకోవాలని, అనుమతి లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించరాదని సూచించారు.

# పెద్దపల్లి నియోజక వర్గంలో రేపటితో నెరవేరనున్న దశబ్దాల కల

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి నియోజకవర్గంలో దశాబ్దాల కళ నెరవేరనుంది. ఎలిగేడు మండల కేంద్రంలో కొత్త పోలీస్ స్టేషన్, పెద్దపల్లిలో మంజూరు చేసిన మహిళా పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, చందపల్లిలోని గృహ సముదాయాలు రేపు ప్రారంభం కానున్నాయి. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల 13న మంత్రులు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. కాగా, నూతన పోలీస్ స్టేషన్లు, చందపల్లి ప్రాంతంలోని గృహ సముదాయాలను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నూతన శంకుస్థాపన సందర్బంగా మున్సిపల్ కమిషనర్, పోలీస్ యంత్రాంగంతో స్థానిక నాయకులతో కలిసి మంత్రుల పర్యటన ప్రాంతాలను ఎమ్మెల్యే వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఏసీపీ గజ్జి కృష్ణ, మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, సీఐలు, కొండపాక, ప్రవీణ్ కుమార్, ఎస్ఐ జె.లక్ష్మణ్ రావు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సందర్శించి, ఇందుకు సంబంధించిన పలు ఏర్పాట్లను చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక సంవత్సరంలోపే నెరవేర్చడం జరుగుతున్నది కొత్తగా మూడు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, అలాగే చందపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అసంపూర్తి



పనులను పూర్తి చేయడం జరిగింది. 22 సంవత్సరాల క్రితం ఎలిగేడులో మండల కేంద్రం ఏర్పాటు అయినప్పటికీ పోలీస్ స్టేషన్ కావాలన్న ప్రజల చిరకాల వాంఛను తీర్చేందుకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఇచ్చిన హామీ మేరకు నెలకొల్పడం జరిగింది. అలాగే, పెద్దపల్లిలో బస్సు డిపో, బైపాస్ రోడ్డు నిర్మాణాలకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయింది. పెద్దపల్లి ప్రభుత్వ నూతన ఆసుపత్రి నిర్మాణానికి 51 కోట్ల రూపాయలతో టెండర్ పూర్తి చేసుకొని 10 రోజుల క్రితమే ఆసుపత్రి నిర్మాణ పనులు మొదలు కావడం జరిగింది. మరో యేడాదిలో మరిన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# రూ.1కోటి 25లక్షల ప్రమాద బీమా ఒప్పందం ఒక చారిత్రక ఘట్టం

### ◊సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం

గోదావరిఖని, ప్రభాతవార్త:




సంక్షేమ ప్రయోజనాన్ని మరింత పెంచుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ శ్రీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది జాతర దినం బుధవారం కావడంతో పలు రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి నెలకొంది స్వామివారిని దర్శించుకోవటానికి క్యూ లైన్ లలో భక్తులు బారులు తీరినారు ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న అని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేసినాను

## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**- కేసు నమోదు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రజా పంపిణీకి సంబంధించిన బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న బియ్యాన్ని స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. గొల్లపల్లి మండలం లో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు అన్న పక్క సమాచారం మేరకు హైదరాబాద్ నుండి వచ్చిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు గొల్లపల్లి శివారులో పిడిఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన అక్కెనపల్లి రవీందర్ కి సంబంధించిన వాహనంలో 37 .50 కిలోల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు . బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి రవీందర్,డ్రైవర్ మహ్మద్ షాహిద్ ల పై కేసు నమోదు చేసినట్లు నాయబ్ తహశీల్దార్ సివిల్ సప్లయ్ కట్ట విష్ణు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## జిల్లా కేంద్రంలోని శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయంలో వెండి, బంగారు వస్తువుల చోరీ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్తః



పట్టణంలోని నిజామాబాద్ రోడ్ మంచినీళ్ళ భావి వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దొంగలు ఆలయ ద్వారము తాళాలు పగలగొట్టి పలు విలువైన వెండి వస్తువులను అమ్మవారికి చెందిన పలు పుస్తెలు మట్టెలు అపహరించారు. హుండీ తాళం తెరువు రాకపోవడంతో వదిలివేశారు గర్భాలయం సెంట్రల్ లాక్ తెరవడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. ఇనుప రాడ్ తో తాళాలు పగలగొట్టినట్లుగా ఇనుపరాడు ఆలయ ఆవరణలో లభ్యమయింది. ఇదిలా ఉండగా ఆలయ అర్చకులు ఉదయం ఆలయం తెరవడానికి వెళ్ళినప్పుడు తాళాలు పగలగొట్టి ఉండడం చూసి వెంటనే ఆలయ అధ్యక్షులు బోరుగళ్ల దేవరాజ్ కు సమాచారం అందించారు. ఆలయాన్ని చేరుకున్న ఆలయ అధ్యక్షులు స్థానిక పోలీసులకు100 ద్వారా ఫోన్ చేశారు . వెంటనే క్లూస్ టీం ఆలయానికి చేరుకొని పగిలిన తాళాలను ద్వారమును హుండీని సాంకేతిక సహాయంతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మాట్లాడుతూ మినీ ట్యాంక్ బండ్ (చింతకుంట) మరియు ఆలయాన్ని ఆనుకొని లారీలు నిలుపుతున్నారని దీంతో అసాంఘిక కార్యకలాపాలు జరగడమే కాకుండా పలుమార్లు ఆలయంలో చోరీలు కూడా జరిగినట్లు తెలిపారు. ఇప్పటికైనా లారీలను ఆలయ ప్రాంతంలో మరియు ఐలమ్మ బతుకమ్మ విగ్రహాల వద్ద నిలుఎకుండా చూడాలని ఆలయ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

## ప్రమాదవశాత్తు సీమర్ల వద్ద టిప్పర్ బోల్తా

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం మానాల ఘాట్ రోడ్డులో సీమర్ల వద్ద కంకర తరలిస్తున్న టిప్పర్ బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు బోల్తా పడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మానాల వైపు నుండి రుద్రంగికి కంకర లోడ్తో టిప్పర్ వస్తున్న క్రమంలో మానాల ఘాట్ రోడ్డులో సీమర్ల వద్దదుపుతప్పి టిప్పర్ బోల్తా పడిందని తెలిపారు. ప్రమాదంలో డ్రైవర్ బుజ్జి తీవ్ర గాయాలు కాగా నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడంజరిగిందన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మస్కట్ లో ఉరివేసుకొని చందుర్తి వాసి ఆత్మహత్య

చందుర్తి, జూన్: 11 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రానికి చెందిన యువకుడు ఉన్న ఊరిలో ఉపాధి కరువై మస్కట్ వెళ్లి అక్కడే అప్పుల బాధతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన కత్తి గణేష్ (24) అనే యువకుడు కొన్ని సంవత్సరాల నుండి మస్కట్ వెళ్లి వస్తున్నాడు. రెండు నెలలు క్రితం చందుర్తి కి వచ్చి ఇటీవల మళ్ళి మస్కట్ వెళ్లిన గణేష్ అక్కడ గది లో ఎవరు లోని సమయంలో ఊరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మిత్రులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. మృతుని తల్లిదండ్రులు మల్లేశం లక్ష్మి గతంలో ఇద్దరు అనారోగ్యంతో మృతి చెందారు, యువకుడు మస్కట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో చందుర్తిల విషాదం నెలకొంది.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

**త్వరలోనే భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనలు**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**భీమారం మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్**



**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండల కేంద్రంలో రూ. 1 కోటి 43 లక్షలతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం భూమి పూజ బుధవారం నిర్వహించారు. మండల కేంద్రంలో 97 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, అర్హులైన 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్మాట్లాడుతూ భీమారం మండల ప్రజల చిరకాల కోరిక నేడూ నెరవేరబోతుందని, గతంలో మండల కేంద్రంలో ప్రభుత్వ భూములలో ఉన్న పలు నిర్మాణాలను కలసి గట్టుగా తొలగించి ప్రజల కోరిక మేర వారు సూచించిన ప్రదేశంలోనే నేడు ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం లాగా నియాతృత్వ పోకడలకు పోకుండా ప్రజా ప్రభుత్వంలో ప్రజలు చెప్పేది విని ముందుకు పోవడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో పలు సమావేశాలు, ఏదైనా పండుగలు చేసుకోవడం కోసం త్వరలోనే సామాజిక భవన నిర్మానం చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తుందన్నారు. అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభం చేసి 2 లక్షల పరిమితి ఉంటే నేడు ప్రజా ప్రభుత్వంలో దానిని 10 లక్షలకు పెంచడం జరిగిందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు వారి వైద్య ఖర్చులను తిరిగి వారికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు మన ప్రాంతంలో సుమారు 20 కొట్లు పై చిలుకు ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్వోసీ లను మంజూరి చేయడం జరిగిందని, మొన్నటి రోజున ర్నుద్రగి మండల కేంద్రానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చిన సందర్భంగా భీమారం మండల కేంద్రానికి ప్రభుత్వా భవనల నిర్మాణం చేపట్టాలని కోరగానే వెంటనే వారు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలుగత ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు. బొంబాయి బొగ్గు బాయి అనీ పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన కేసీఆర్ కనీసం గల్ఫ్ లో మరణించిన వారిని పట్టించుకోలేదన్నారు. కానీ ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన తర్వాత గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొం దించడం జరుగు తుందన్నారు. గల్ఫ్ అడ్వజరి బోర్డు, గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల ఎక్స్రేషియా ఇవ్వడంజరుగుతుందనీ తెలిపారు. రాష్ట్రస్థాయి గల్ఫ్ అడ్వజరి బోర్డు కమిటీ లో మన భీమారం మండలానికి చెందిన ముగ్గురు సభ్యులు శ్రీనివాసరావు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిళ్ల రవిగౌడ్ ఉండడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుళ్లిళ్ల రవిగౌడ్ వేములవాడ ఎమ్మెల్యే ఇంటిముందర గల్ఫ్ లో మరణించిన వ్యక్తి సవపేటికతో శాంతియుతంగా ధర్నా చేస్తే అక్రమంగా కేసులు పెట్టి జైల్లో వేశారని గుర్తు చేశారు. అలాంటి నిరంకుశ పాలన ఇప్పటి ప్రజా ప్రభుత్వం లో ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ రవి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మ్యాధం వినోద్, భీమారం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కుందరపు జలందర్, మాజీ సర్పంచ్ లు ఉత్కం శంకర్ గౌడ్, నవీన్ రెడ్డి, అంగడి ఆనంద్ భీమారం గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కూరి నరేష్ సీనియర్ కాంగ్రేస్ నాయకులు నర్సింగరావు, గంట గంగరాజం, ముంజ కిషన్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## శ్రీ వెంకటేశ్వర ఆలయంలో గరుడసేవ

<u>కోరుట్ల, ప్రభాతవార్త :</u>



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో బుధవారం గరుడసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ యతిరాజ్యం నర్సయ్య మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే విధంగా ప్రతి నెల పౌర్ణమి రోజు సాయంత్రం దేవాలయం లో గరుడ సేవ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శోభాయాత్రకు మహిళా, భక్తులు మంగళహారతులతో స్వామికి ఘన స్వాగతం పలకగా, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు, ఆలయ అర్చకులు నరసింహాచారి, ఈవో విక్రం, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నూతనంగా తరగతి గదుల భవనం ప్రారంభం

<u>కోరుట్ల, ప్రభాతవార్త :</u>

శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో నూతనంగా తరగతి గదుల భవనాన్ని విద్యాభారతీ దక్షి ణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఉదయం పాఠశాలలో గాయత్రి యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ వేముల ప్రభాకర్, ప్రధాన వక్త లింగం సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశభక్తి మిళితం చేసి విద్యాబోధన జరుగుతుందని, ఇలాంటి శిశు మందిరం పాఠశాల లను ఎక్కడ ఉన్నా సమాజంలో అందరూ ఆదరించాలణి, వాటి అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఆటో మోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తను కూడా గతంలో కోరుట్ల శిశు మందిరం పాఠశాల లో చదివానని, పూర్వ విద్యార్థి గా తనవంతుగా సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి గాను భవన నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించానన్నారు. పతాకమూరి శ్రీనివాస్ రావ్ ,శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి మాట్లాడుతూ ఇట్టి శిశు మందిరం పాఠశాల దిన దినాభివృద్ధి చెందడంలో పూర్వ విద్యార్థుల, సమాజంలో ఎంతో మంది కృషి ఉందని వీటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు. పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. నూతన భవన నిర్మాణం కొరకు కొత్త సురేష్, వనతడుపుల రవికుమార్, బండారు



రాజేశ్వర్, రేగుంట రాజేంద్ర ప్రసాద్ రూ. లక్ష, ఇందూరి సత్యం రూ. 50 వేల తమ వంతుగా నూతన భవన నిర్మాణం కొరకు ఆర్థిక విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బొడ్ల శ్రీనివాస్, పూర్వ ప్రధానా చార్యులు బండారి కమలాకర్, పాఠశాల ప్రబంధ కారిణి, సమితి సభ్యులు డాక్టర్ వేముల రవికిరణ్, వడ్లకొండ రాజగంగాధర్, చెట్పల్లి శంకర్, వనపర్తి చంద్ర మోహన్,ఎలిమిల్ల మనోజ్ కుమార్, అందె శివ ప్రసాద్, నీలి శ్రీనివాస్, ముదిగొండ రాజేశం, బీమనాతి రాజ గంగారాం, పిస్క రమేష్, కొండ బత్తిని అమర్ నాథ్, కొత్త సందీప్, తాటికొండ విశాల్, పుర ప్రముఖులు, పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, పోషకులు, ప్రధానా చార్యులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో ప్లేయర్స్ కి కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్స్ ల ప్రధానం

<u>కోరుట్ల, ప్రభాతవార్త :</u>



కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్డు లో గల సిఎంఎస్ గార్డెన్లో బుధవారం మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల అకాడమీ ప్లేయర్స్ కి జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ తరపున కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్ల ప్రధానం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జగిత్యాల జిల్లా తైక్వాండో అసో సియేషన్ ప్రధాన కార్యదర్శి గందే సంతోష్ కుమార్ మాట్లాడుతూ తైక్వాండో ప్లేయర్స్ కి ఎగ్జామినేషన్ నిర్వహించి, ప్రతిభ గల స్టూడెంట్స్ అందరికీ కలర్ బెల్ట్స్, సర్టిఫికెట్లను ప్రధానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ జి. వెంకటేష్, మెట్పల్లి తైక్వాండో క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ యాసిన్, నిర్వాహకులు, మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు నేషనల్ తైక్వాండో కోచ్ నావనంది రమేష్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ నూతన మంత్రులకు శుభాకాంక్షలు

<u>కోరుట్ల, ప్రభాతవార్త :</u>

రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో భాగంగా ధర్మపురి ఎమ్మెల్యే, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే జి. వివేక్ వెంకటస్వామి లను కేబినెట్ మంత్రులు గా నియామించడాన్ని స్వాగతిస్తు కోరుట్ల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు.బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించిదని, ఇక రాజ్యాంగం ప్రకారం అందవల్సిన ఫలాలు ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ ప్రకారం దళితులలోని అన్ని వర్గాలకు ఫలాలు అందేలా నూతన మంత్రులు కృషి చేయాలని కోరారు. అనంతరం జగిత్యాలకు రాష్ట్ర నూతన మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మొదటి సారి రావడంతో నిర్వహించనున్న సన్మాన సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, రాష్ట్ర నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడ్పుల నర్సయ్య, మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్, నాయకులు వుయ్యాల శోభన్, పొట్ట దేవదాస్, చంద్రబాబు, ఎస్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాత వార్త :** పట్టణంలోని 1వ వార్డులో భీముని దుబ్బ 3 అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమం బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా అన్న కోటి అంటే పద్మ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలు పిల్లలకు పౌష్టికాహారాలు అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ యువజన సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామంలో ఆరు లక్షల నిధులతో నిర్మించిన గౌడ యువజన సంక్షేమ సంఘం నూతన భవనాన్ని బుధవారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలన్నారు. జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారుప్రతి గ్రామానికి 20 నుండి 50 లక్షల వరకు ఈజీఎస్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయటం జరిగిందని హస్నాబాద్ గ్రామాన్ని పైలట్ గ్రామం గా ఎంపిక చేసి 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయడంతో కొందరికి డబ్బులు కూడా అకౌంట్ లో జమ అయ్యాయి అన్నారు



ముఖ్యమంత్రి తో కలసి పనిచేసి మరిన్ని నిధులు తెచ్చి కుల సంఘాల అభివృద్ధికి జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, డి ఈ మిలింద్, ఎ ఈ విజయ్ కార్యదర్శి ప్రమోద్ మాజీ ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి గౌడ్ సంఘం అధ్యక్షులు వెంకటరాజం నాయకులు సుగుణాకర్ రావు భీమారావు దూడ వెంకటేష్ వావిలాల నవీన్ ధర్మరాజు సుదర్శన్ పూర్ణచందర్ రావు రాజశేఖర్ విగ్నేష్ గౌడ సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ, బ్యాంకర్ల సమీక్ష సమావేశం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాం కుమార్, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బిఐ ఎల్డిఓ సాయి తేజ రెడ్డి , జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం, 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకింగ్ రంగం చతుర్థ త్రైమాసిక (క్యూ 4) ప్రగతి పై సమీక్ష జరిపారు.మొత్తం బ్యాంకింగ్ వ్యాపారం: రూ 14,823.17 కోట్లుమొత్తం రుణాలు (అడ్వాన్సులు): రూ 8,774.95 కోట్లుక్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి (సి డి రేషియో): 145.08!!ప్రాధాన్యతా రంగ రుణాలు: రూ 5,684.13 కోట్లువ్యవసాయ రంగ రుణాలు: రూ 4,340.23 కోట్లుబలహీన వర్గాలకు రుణాలు: రూ 3,196.57 కోట్లుమహిళా లబ్ధిదారులకు రుణాలు: రూ 2,775.81 కోట్లు2024-25 ఆర్థిక సంవత్సరంలో ముఖ్యమైన విజయాలు:ఏసీపీ (వార్షిక రుణ ప్రణాళిక) ప్రగతి: 75.59 శాతం (లక్ష్యం రూ 5,835.80 కోట్లు, సాధన రూ 4,411.99 కోట్లు)పంట రుణాలు: 95.77!!(లక్ష్యం రూ 2,484.99 కోట్లు, సాధన రూ 2,379.94 కోట్లు)వ్యవసాయ టెర్మ్ లోన్లు: 100.6!! సాధగ్రామీణ మహిళా /స్వశక్తి సంఘాల రుణాలు: 100.13 శాతం (లక్ష్యం రూ 765.67 కోట్లు, సాధన రూ 766.66 కోట్లు)పట్టణ మహిళా /స్వశక్తి సంఘాల రుణాలు: 184.45(లక్ష్యం రూ 74.10 కోట్లు, సాధన రూ 136.67 కోట్లు)ముద్రా రుణాల మంజూరు: రూ 210.06 కోట్లుపి ఎం ఆఫ్ ఈ స్కీం ద్వారా మంజూరు రూ 14 కోట్లు



అయినట్టు తెలిపారు 2025-26 ఆర్థిక సంవత్సరం జిల్లాకు సంబంధించిమొత్తం ప్రాధాన్యతా రంగానికి రూ 6,615.55 కోట్లు లక్ష్యంగా ఉంచబడింది.అందులో వ్యవసాయ రంగానికి: రూ 5,243.52 కోట్లుపంట రుణాలకే ప్రత్యేకంగా: రూ 2,564.66 కోట్లుఎంఎస్ఎంఇ రంగానికి: రూ 996.28 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు, లక్ష్య సాధనలో బ్యాంకర్లు సహకరించాలని కోరారు. జిల్లాలో వ్యవసాయ, మహిళా అభివృద్ధి, స్వయం సహాయక సమితులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం చేస్తున్న కృషికి అడిషనల్ కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, మైనార్టీ శాఖ అధికారి చిత్రు, హార్టికల్చర్ శాఖ అధికారి శ్యామ్ ప్రసాద్, మత్స్య శాఖ అధికారి సురేష్ బాబు, మెప్మా ఏఓ శ్రీనివాస్ మరియు వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయి మందిరంలో 26వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం బైపాస్ రోడ్ లోని శ్రీ షిరిడి సాయి మందిరంలో 26వ వార్షిక బ్రహ్మోత్సవాలు నిన్న ఈరోజుతో రెండవ రోజు ఘనంగా ముగిశాయి. ప్రముఖ జ్యోతిష్య వాస్తు పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశక, గారు కార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షి ంచారు. బ్రహ్మశ్రీ తీగుళ్ల విశు శర్మ,ఆలయ అర్చకులు వేణుమాధవాచార్య, కార్య క్రమాలు నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ నాగుల కిషన్ గౌడ్ మారకైలాసం గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ రామ్ కిషన్ రావు,టి రవిచంద్ర,మారుతీ రావు, మానల కిషన్, పురుషోత్తం రావు,వి, రాజన్న,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలి

**-మల్యాల ప్రాజెక్ట్ ఏసి డి పి ఓ అరవింద**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అంగన్వాడీ కేంద్రం లో మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని బుధవారం రోజున నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్యాల ప్రాజెక్టు అరవింద కొత్తగా నమోదు చేసుకున్న పిల్లలను పువ్వులతో స్వాగతించారు. అనంతరం తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ మూడు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేపించాలని అంగన్వాడి కేంద్రంలో ఉన్న ప్రీ స్కూల్ వస్తువులు పిల్లలకి అర్థమయ్యే విధంగా ఉంటాయని నూతన విద్యా విధానంతో రూపొందించబడినవని కాబట్టి పిల్లల యొక్క మేధస్సు అభివృద్ధి చెందడానికి దోహదపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఉమ, గ్రామ అంగన్వాడీ టీచర్లు విజయలక్షి ్మ, సుజాత, కాంతమ్మ, హసీనా బేగం, స్వప్న, మమత, అర్చన, లావణ్య, అనసూయ, అంగన్వాడి ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని బుధవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్ట్ అధికారిని వీరలక్షి ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈసందర్భంగా ప్రాజెక్ట్ అధికారి వీరలక్షి ్మ మాట్లాడుతూ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని తల్లులకు సూచించారు. అనంతరం పోషకాహార కార్యక్రమంలో భాగంగా ఎగ్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, అంగన్వాడీ టీచర్లు సంఘశీల, నాగేంద్ర, గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అడ్మిన్‌ను కలిసిన మిస్టర్ తెలంగాణ

**జగిత్యాల టౌన్ .ప్రభాత వార్త:**

జగిత్యాల్ జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన షాదాబ్ హకీమ్‌ను మిస్టర్ తెలంగాణ సయ్యద్ షహ్వర్ మర్యాదపూర్వకంగా సత్క



# జగిత్యాల వార్త



# ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో చింత కుంట చెరువు దగ్గర ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయ అర్చకులు శ్రీ చిలుక ముక్కు నాగరాజు, చిలక ముక్కు విష్ణు అచార్య ఆధ్వర్యంలో ఆరోగ్య హోమ ము నిర్వహించడం జరిగినది. హోమము చేయడం ద్వారా కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు,వ్యాపార సమస్యలు, తొలిగిపోగలవు, యిట్టి హోమము లో గాలిపెల్లి భారత్ వర్షిణి, కొక్కు తిరుపతి రమ్య మరియు శ్రీలత రెండు జంటలు పాల్గొన గడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, పాల్గొన్నారు.

# జాబితాపూర్ గ్రామంలో అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమం

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల రూరల్ మండల రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామం లో అంగన్వాడి 3వ సెంటర్ టీచర్ మొటూరి స్వరూప ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా పిల్లల తల్లిదండ్రులతో పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలో నిర్వహించే విధానం గురించి అవగాహన తల్లుల కమిటీ గర్భిణీ, బాలింతలు, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల పేరెంట్స్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది అంగన్వాడీలో పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించే విధానం గురించి సూపర్వైజర్ రాజశ్రీ అవగాహన కల్పించారు ఈ మేరకు పిల్లల మేధో వికాసం చిన్న పెద్ద కండరాల అభివృద్ధి కలిగించే ఆటలు పాటల కథల గురించి తల్లులకు వివరించి మూడేండ్ల పై పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ రాణి కలావతి జమున ఆయాలు ఆశ వర్కర్లు స్వసక్తి గ్రూప్ మహిళలు మంజుల లావణ్య, తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల టౌన్ సీఐగా కరుణాకర్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**




జగిత్యాల టౌన్ సీఐగా పెరుక కరుణాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సూరం వేణు గోపాల్ స్థానంలో రామగుండం పోలీస్ కమిషనరెట్ నుండి కరుణాకర్ బదిలీపై రాగ బాధ్య తలు స్వీకరించి పోలీస్ ఉన్నతధికారులను కలిశారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి లోకల్ కోర్టులు

**◗ సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఏ.నారాయణ**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులకు సంబంధించి అపరిష్కృతంగా మిగిలిపోయిన విద్యుత్ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కరిం చడానికి లోకల్ కోర్టులు నిర్వహిస్తున్నామని, అందుకు విద్యుత్ అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సీజీఆర్ఎఫ్2, నిజామా బాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ పేర్కొ న్నారు.విద్యుత్ వినియోగదారుల సమస్య లకు సంబంధించి మెటుపల్లి పట్టణంలో విద్యుత్ శాఖ బుధవారం ఏర్పాటు చేసిన పరిష్కార వేదిక నిర్వహించారు.ఈసందర్భంగా కోర్టు ఫోరమ్ చైర్ పర్సన్ నారాయణ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో అధికారులు వినియోగారుల సమస్యను లోతుగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని ఉపేక్షి స్తే,అలసత్వం ప్రదర్శించిన ఉద్యోగులపై కఠినమైన చర్యలుం టాయని హెచ్చరించారు.విద్యుత్వినియోగదారుల పట్ల జవాబుదారీ తనంతో ఉండాలని, అన్ని విధ్యుత్ కార్యాలయాల ముందర పౌర సేవా పత్రం అతికించాలని,ఇంజనీర్లు,సిబ్బంది చరవాణి నంబర్లను గోడలపై రాయించాలని ఆదేశించారు.రైతులు, వినియోగారులు విద్యుత్ ఆదా కొరకు



తమ వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని,ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లోకల్ కోర్టు లో ఒక్క పిర్యాదు కూడా నమోదు కాలేదని, భవిష్యత్తులో సిజిఆర్ఎఫ్ లోకల్ కోర్టు ల గురించి వినియోగదారుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ కిషన్,జగిత్యాల ఎస్ఈ షాలియా నాయక్, మెటుపల్లి డిఈ గంగారాం,ఏడీఈ లు మనోహర్, రఘుపతి,ఏఈలు రవి,ప్రదీప్,శివకుమార్,శ్రీనివాస్, అజయ్, మెటుపల్లి సబ్ డివిజన్ పరిధిలోని మూడు సెక్షన్ల వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్లను అప్పజెప్పిన సెక్రటరీలు

మల్లాపూర్ ,ప్రభాతవార్త :



గ్రామ పంచాయతీల ట్రాక్టర్లను మండల పరిషత్ ఎంపీడీవోకు బుధవారం రోజు అందజేశారు.రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల జేఏసీ కార్యాచరణలో భాగంగా మల్లాపూర్ మండలం పంచాయతీ కార్యదర్శులు తమ జీతంలో నుంచి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కి డీజిల్ బిల్లులు పెట్టుకోవడం మరియు ఇతర శానిటేషన్, ఎలక్ట్రిక్ పనులకు సంబంధించిన బిల్లులు పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లింపు చేయకపో వడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున గ్రామపంచాయతీ కి చెందిన ట్రాక్టర్ లను నిర్వహించలేమని ట్రాక్టర్ తాళాలను ఈరోజు మండల పంచాయతీ అధికారి గార్లకు అప్పజెప్పడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ పనులు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది

మెట్ పల్లి అర్బన్, ప్రభాత వార్త:



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుభ్రత నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది 100 రోజుల ప్రణాళికలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలు నేటి నుండి పున ప్రారంభం అవుతున్నందున పాఠశాల లోపల బయట పారిశుధ్య పనులు చేపట్టగా వాటిని కమిషనర్ మోహన్ పరిశీలించారు పట్టణంలోని అన్ని స్కూళ్లలో పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందని తెలిపిపారు. త్రాగునీరు, టాయిలెట్స్,వంట గదులు పరిశీలించడం జరిగిందని తెలిపిపారు పాఠశాల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల యాజమాన్యానికి ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపిపారు ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు, ఏ ఈ తిరుపతి,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్ ,అశోక్, నరసయ్య, స్కూల్ యజమాన్యం పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలి

**టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి కరం చంద్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ పాటశాలల్లో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని,వేసవి సెలవులు ముగిసి,విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాటశాలకు తప్పనిసరిగా హాజరయ్యేలా బాధ్యత వహించాలని టిపిసిసి సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు.ఈమేరకు ఆయన బుధవారం చరవాణి ద్వారా విలేకరులతో మాట్లాడుతూ..కనీస మౌలిక వసతులు కరువై, దశాబ్ద కాలంగా నిరక్ష్యాన్లికి గురైన ప్రభుత్వ పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం చేస్తూ,విద్యా రంగానికి విశేష ప్రాధాన్యమి స్తోందని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సైతం మౌలిక వసతులు కల్పించిందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం గత విద్యా సంవత్సరంలో వెనుకబడిన విద్యార్థుల్లో అభ్యాసన సామర్థం మెరుగు పరిచేందుకు వీలుగా ప్రయోగాత్మకంగా చేపట్టిన కృత్రిమ మేధా పాఠం లపై క్లాసులు నిర్వహించిందని,ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధా (ఏ ఐ) పాఠం లపై విద్యార్థులు ఆసక్తి ప్రదర్శించారని అన్నారు.దీంతో ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఏ ఐ సాయంతో జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలే కాకుండా,ప్రస్తుత విద్యా సంవత్సరంలో 50 శాతానికి పైగా ఏఐ తరగతులు కొనసాగించాలని విద్యాశాఖ భావిస్తుందని అన్నారు. కంప్యూటర్లో పాఠం వినడం, నేర్చుకునే అవకాశం దక్కడంతో విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలకు చెందిన ఆర్థిక స్థోమత లేని ఎందరో తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం పై మోజు,కార్పొరేట్ స్కూల్లపై వ్యామోహంతో ఎన్ని కష్టాలు భరించైనా అప్పో, సప్పో, చేసి అధిక ఫీజులు చెల్లిస్తున్నారని,ఈ నేపథ్యంలో దీన్ని అధిగమించడానికి ప్రభుత్వం అన్ని హంగులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో,నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన నిర్వహిస్తుందని తెలిపారు.ఇలాంటి మెరుగైన సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబుకు అభినందనలు తెలిపిన దొడ్డ గీతారాణి బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త.



టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ తాజా మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి అభినందనలు తెలిపారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబును వారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్క అందజేశారు. దుద్దిళ్ల శ్రీనుబాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నియమితులవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



## రెవెన్యూ సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలి

**◗అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్రభుత్వం భూసమస్యలపై రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. మండలంలోని వర్షకొండ గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా భూ భారతి రెవెన్యూ విభాగం ప్రవేశపెట్టడంతో రైతుల సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించుకోవడానికి రెవెన్యూ సదస్సులు పెట్టడం జరిగిందని సూచించారు. రైతులు భూ సమస్యలు సర్వే నెంబర్లు తప్పులు ఏవైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే వాటిని సరి చేసుకోవడానికి వీలుంటుందని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తాహసిల్దార్ ప్రసాద్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**◈అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లత అన్నారు.పట్టణంలోని 8,19వవార్డులలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను బుధవారం అడిషనల్ కలెక్టర్ లత పరిశీలించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, పట్టణ పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, డి ఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, శేఖర్, సృజన్ పాల్గొన్నారు.

## ఘనంగా గో వృషభ కళ్యాణ మహోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా గో వృషభ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గోసేవ ప్రముఖ వెంకట్ నివాస్ పంచాంగవ్య వైద్య శ్రీదేవి మాట్లాడుతూ గోమాతకు సేవ చేయడం ద్వారా సుఖ సంతోషాలతో, పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోమాతకు తల్లిదండ్రులుగా దిడ్డి శంకరయ్య దంపతులు, వృషణానికి తల్లిదండ్రులుగా సాధుల రాజయ్య దంపతులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కామరాజు, కుంట రాజేశ్వర్ రెడ్డి,ఆవుల శ్రీనివాస్ యాదవ్,తమ్మనవేణి మధుకర్ యాదవ్,ఆవుల అనిల్, మంద మల్లేశం,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో 11వ అంతర్జాతీయ యోగ డే దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వృద్ధులకు యోగ ఆసనాలపై అవగాహన కల్పించారు.జూన్ 21నిర్వహించే దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు యోగా కార్యక్రమాలు జిల్లా ఆయుష్ విభాగం యోగ శిక్షకులు బి.శ్రీనివాస్,టి. స్వప్న ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.జిల్లా వృద్ధ ఆశ్రమంలో ఉన్న సీనియర్ సిటిజన్ లకు



ఆరోగ్యంగా,ఆనందంగా జీవించాలంటే యోగా చేయాలని తెలుపుతూ యోగ ఆసనాలు, ప్రాణాయామం,ముద్రలు,ధ్యానము చేయిస్తూ వాటి ఉపయోగాలు,ఫలితాలు యోగ శిక్షకులు వివరించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి,ఆశ వర్కర్స్,సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు..

# సిరిసిల్ల వార్త

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపక బృందం నూతన అడ్మిషన్స్ కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ వనజా కుమారి తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అడ్మిషన్ తీసుకోవాలని అన్నారు.ప్రైవేట్ విద్యా సంస్థల కంటే ప్రభుత్వ కళాశాల విద్యార్థులే అన్ని పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజనీరింగ్,ఫార్మసీ లలో ప్రైవేట్ కళాశాలలో సీటు వచ్చినా కూడా ఎలాంటి ఫీజు లేకుండా పూర్తిగా ఉచితంగా



విద్యను పూర్తి చేయవచ్చు అని అన్నారు.అనంతరం కళాశాలలో విద్యార్థులతో ముఖా,ముఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య గురించి అవగాహన కల్పించారు.అలాగే విద్యార్థినులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనజా కుమారి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని బాబాయి చెరువు తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా బుధవారం రోజు భూక్య



లలిత మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య మదన్ లాల్ నాయక్ లు భూమి పూజ చేశారు కార్యక్రమంలో అజ్మీరా గోవింద్, అజ్మీరా రాజు, బానోత్ నరేష్, మాలోత్ సుధాకర్, అజ్మీరా గణపతి, బానోత్ రమేష్, మాలోత్ సంగు, నునవత్ రాంరెడ్డి,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీరా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు భూక్య సంతోష్ నాయక్ ఉన్నారు

## రైతులు మేలైన సాగు పద్ధతులు పాటించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

రైతులు అధునాతన వ్యవసాయ పద్ధతులు పాటించాలని జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా కె మదన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు కార్యక్రమంలో భాగంగా మండలములోని గాలిపెల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు.జమ్మికుంట వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులందరూ యూరియాను తక్కువగా వాడటం వలన చీడ పీడలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. తద్వార పంట సాగు ఖర్చుని తగ్గించుకోవచ్చని సూచించారు.పంట మార్పిడి పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు.రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా రాజేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట శాస్త్రవేత్త డా. శ్రీనివాస్, భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త శ్రీధర్,హైదరాబాద్ శాస్త్రవేత్తలు డా.శ్రీనివాస్ రావు, డా విజయ్, ఉద్యాన శాఖ అధికారి గోవర్ధన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఇందిరా, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కె సి ఆర్ కు సంఘీభావంగా తరలిన నాయకులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరవుతున్న మాజీ ముఖ్య మంత్రికి సంఘీభావంగా మండల నాయకులు బుధవారం హైదరాబాద్ తరలివెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను కమిషన్ ముందు పిలవడం వెనుక ప్రభుత్వ కక్ష పూరితం అన్నారు. బి ఆర్కె భవన్ లో కె సి ఆర్ కు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, కేతిరెడ్డి వెంకట నర్సింహారెడ్డి, జితేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ బర్త్ డే వేడుకలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం నేరేళ్ళ గ్రామంలోని బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ లో కరీంనగర్ డెయిరీ రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ పాడి రైతుల ఆశాజ్యోతి,రైతు బాంధవులు కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు నిండు,నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.రోజుకు రెండువేల లీటర్ల నుండి రెండు లక్షల లీటర్ల వరకు పాల ఉత్పత్తిని పెంచిన ఘనత రాజేశ్వరరావు ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసియు ఇంచార్జ్ రాగుల మధు సూదన్,సూపర్వైజర్ ఉమ్మారెడ్డి భానుచందర్,ల్యాబ్ అసిస్టెంట్ తిరుపతి,శే ఖర్,నరేష్,శ్రీనివాస్,రాజు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మండలములోని సమస్త ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వంటశాల,వంటపాత్రలు శుభ్రపరచి వంటలలో ఉపయోగించే సామాగ్రి ఏర్పరచుకోవాలని సూచించారు.నిర్వాహకులు ఎలాంటి సమస్య రాకుండా శ్రద్ధ వహించాలని కోరారు. పరిశుభ్రత పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మధ్యాహ్నభోజన నిర్వాహకులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి లాంటి అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కురుమ సంఘంలో సిపిఐ13వ మండల మహాసభ బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటివేణు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఆపరేషన్ కగార్ పేరు మీద వేలాది మంది పొట్టన పెట్టుకుంటున్న బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు.మావోయిస్టులను శాంతి చర్చలకు పిలిచి మావోయిస్టు పార్టీ కోరుకున్న విధంగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ పేరుమీద సిపిఐ ఎంఎల్ మావోయిస్టు పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు హత్య పైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని, శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ సుధాకర్ ను కాల్చి చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పట్టుకొని కోర్టులో హాజరు పర్చాల్సిన అవకాశం ఉన్నప్పటికీ నిరాయుధులుగా ఉన్న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ నాయకులను క్రూరంగా హత్య చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికంగా ఎన్నికలలో సిపిఐ పార్టీ నుంచి ఇల్లంతకుంట మండల జడ్పిటిసి 6 ఎంపీటీసీలకు లౌకిక వామపక్ష ప్రజాతంత్ర వాదులతో కలిసి పోటీ చేయాలని జిల్లా పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ మండల మహాసభకు మండల కార్యదర్శిగా తీపి రెడ్డి తిరుపతిరెడ్డి మరియు ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు బోద లక్ష్మారెడ్డి , గొల్లపల్లి శ్రీనివాస్,అబ్బసాని రవి,మంద అనిల్ కుమార్, పెండెల ఆదిత్య,బండారి చందు,జుట్టు సూర్య, గాండ్ల అనిల్,సావనపెల్లి విష్ణు,రాజు,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట లో ఊపందుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

గంభీరావు పేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని వివిధ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ ఏఈ భవ్య, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ తో కలిసి గ్రామంలోని మంజూరైన పలు ఇండ్లకు బుధవారము భూమి మార్కింగ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా నాడు స్వర్గీయ ఇందిరా గాంధీ తలపెట్టిన కూడు గూడు గుడ్డ అనే నినాదాలలో అందులో అతి ముఖ్యమైన ఇల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి పనిచేస్తుందని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి పేదవాడికి గూడు కల్పించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు రానివారు అధైర్య పడవద్దని రెండో విడతలో రానివారికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేషాల వెంకటి, లక్కం నాంపల్లి, జంగం రాజు, బంగ్లా రాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్, బాబు, ఎగదండి మహేష్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ మారుతి రెడ్డి అన్నారు. బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. శ్రీనివాసపురం, గంభీరావుపేట మండల కేంద్రంలో చెందిన భూ సమస్యకు చెందిన పలువురు రైతులు తహసిల్దార్ కు అర్జీలు సమర్పించారు. ముస్తఫా నగర్, లింగన్నపేట గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ సంబంధించి ఆయా గ్రామాలకు చెందిన పలువురు రైతులు అధికారులకు అర్జీలు సమర్పించారు. గ్రామాల్లో నెలకొన్న భూ సంబంధించిన సమస్యలు భూభారతి ద్వారా అర్జీలు సమర్పించి ప్రతి ఒక్కరూ సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. అదేవిధంగా మండల పరిధిలోని కోళ్ల మద్ది గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.



## మారుతినగర్‌లో.. రోడ్ల మరమ్మత్తులు..

### మాజీ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీలోని 8వ వార్డు మారుతినగర్‌లో రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంప, గుంతలో కూడిన రోడ్లు, పిచ్చిచెట్లు నిత్యం ఆ ప్రాంత ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారడంతో బుధవారం



మాజీ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత, కమీషనర్ మహ్మద్ అయాజ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన కమీషనర్ ఏఈ నరేష్‌ను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం 8వ వార్డులోని అన్ని ప్రధాన రహదారులలో రోడ్డుకు, రాకపోకలకు ఇబ్బందిగా మారిన చెట్లను జెసిబి సహాయంతో తొలగించి మట్టిరోడ్లను సమాంతరం చేసారు. మారుతినగర్‌లో రానున్న వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణమే సైడ్ డ్రైనేజీలకు పనులు చేపట్టాలని శ్రీలత కమీషనర్‌కు విజ్ఞప్తి చేసారు. రోడ్డు రోలర్‌తో రహదారులను తొక్కించి, రోడ్లపై రాకపోకలకు అంతరాయం లేకుండా చేసారు. మారుతినగర్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని ఈ ప్రాంత ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలతతో పాటు సింగిల్ విండో అధ్యక్షులు జెసిబి సంపత్, పలువురు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, రచయిత, గాయకుడు నేర్నాల కిషోర్ లు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఈనెల 15 న జిల్లా కేంద్రంలో జరిగే పాటల పల్లకి 12 గంటల కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం



వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక చాలా మంది కళాకారులకు న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సీఎం రేవంత్ రెడ్డి కళాకారులను ఆదుకుని ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమం కరీంనగర్ కేంద్రంగానే బలపడిందని, అందుకే ఈ నెల 15న ఉదయం పది గంటల నుండి రాత్రి పది గంటల వరకు కరీంనగర్ కళా భారతిలో జరిగే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, మేధావులు, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చక్రాల రఘు, సందమల్ల నరేష్, యాకన్న, జంగ అనిల్, పిట్టల రమేష్, విష్ణు, ఆరూరి రాజు, నగేష్, జంపన్న, బుర్రగడ్డ రవి, గుమ్మడి జలపతి తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్ చార్జీల పెంపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

### -- ఏఐఎస్ఎఫ్

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలుపుతూ ఏఐఎస్ఎఫ్



హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కి బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆర్టీసీ బస్సుల చార్జీల పెంపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు నష్టపోతారని అన్నారు. 20 శాతం బస్సు పాసుల చార్జీలు పెంచడం పేదలను విద్యకు దూరం చేయడమే అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులపై భారం మోపడమేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన చార్జీలు ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు దొమ్మటి వేణు గోపాల్, కార్యదర్శి రాంపెల్లి రోహిత్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడిలలో పిల్లలను చేర్పించి ఆదరించాలి

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ప్రభుత్వం నిరుపేద బాల, బాలికల కోసం ఏర్పాటు చేసిన అంగన్ వాడిలను ప్రజలు తమ పిల్లలను పంపించడం ద్వారా ఆదరించాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, సిడిపిఒ సుగుణ లు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని వివేకానంద నగర్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట – అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు మంచి పోషకాహారం అంగన్ వాడిలలో లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ లేబర్ రహిత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మ, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ రమేష్, అంగన్ వాడి టీచర్లు జ్యోతి రాణి, ఆయాలు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ లో పూర్తిగా విఫలం...!?

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన ప్రభుత్వం వాటిని కంప్యూటరీకరణ చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఆ దరఖాస్తులు ఎక్కడున్నాయని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్దూరి అన్నారు. బుధవారం హుజూరాబాద్ లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మాట నమ్మి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ప్రభుత్వ కార్యాలయాల్లో, మున్సిపాలిటీలలో కంప్యూటరీకరణ జరగని కారణంగా కొత్త రేషన్ కార్డులు వాటిలో మార్పులు, చేర్పులు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజల విలువైన సమయం దైవంతో సమా నమని, అలాంటిది ప్రభుత్వం ప్రజా సమయాన్ని వృధా చేసిందని అన్నారు. అలాంటప్పుడు ప్రజాపాలన దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరి ంచడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి తప్ప ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఎటు పనికి రాకుండా పోయాయని, ప్రభుత్వం వెంటనే ఆ దరఖాస్తుదారుల దరఖాస్తులను కంప్యూటరీకరణ చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసిబి సోదాలు

### నీటిపారుదల శాఖ ఇంజినీర్ నూనె శ్రీధర్ ఇళ్లలో తనిఖీలు

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

నీటిపారుదల శాఖ ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు భారీ స్థాయిలో సోదాలు నిర్వహించారు.బుధవారం ఏకకాలంలో 12 చోట్ల శ్రీధర్‌కు సంబంధించిన నివాసాలు, బంధువుల ఇళ్లపై దాడులు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్ లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాలు హైదరాబాద్, కరీంనగర్, సిద్దిపేట ప్రాంతాల్లో కొనసాగాయి.. శ్రీధర్ ప్రస్తుతం ఎస్ఆర్ఎస్‌పి (శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్) పరిధిలో డివిజన్8లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఆయన్ను ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. బుధవారం కరీంనగర్ లోని భాగ్యనగర్ లోని సాయిబాబా టెంపుల్ సమీపంలో, ఆర్టీసీ వర్క్‌షాప్ ఎదురుగా ఉన్న వీధిలోని శ్రీధర్ నివాసంలోనూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఏసీబీ సోదాలు కొనసాగుతుండగా, పూర్తి సమాచారం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## బైక్ చోరీ.... కేసు నమోదు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన గడ్డం రాజేందర్ అనే వ్యక్తి మంగళవారం జమ్మికుంటలో జరిగే కూరగాయల అంగడికి వెళ్లి తన స్ప్లెండర్ ప్రో బైక్ టిఎస్ 02 ఈకె 2267 నంబర్ గల దానిని కాకతీయ ఈ టెక్నో స్కూల్ ముందు సుమారు రాత్రి 7 కి నిలిపి కూరగాయలు తీసుకొని వచ్చేసరికి తన బైక్ కనబడలేదని చుట్టుపక్కల వెతికిన దొరకలేదని, దాని విలువ సుమారు రూ. 30,000 లు ఉంటుందని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధికి రూ. 10,116 విరాళం అందజేసిన ప్రభు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

గత ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలం కావడంతో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం పెద్దలు శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటిని ఏర్పాటు చేసుకొని శిథిలమైన శివాలయాన్ని తొలగించి పునః ప్రారంభించడానికి ముందుకు వచ్చి దాతల



సహాయంతో అభివృద్ధి చేయడంలో భాగంగా మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంటలోని తమ నివాసంలో బుధవారం రూ. 10,116 చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మతాల కలయికనే నా భారతదేశం అంటూ అన్ని కుల, మతాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని, తమ గ్రామంలో శివాలయం పునః నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిర్మాణం పూర్తయ్యే వరకు భాగస్వామ్యం అవుతానని, దేవాలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. అదే విధంగా జమ్మికుంట (కొత్తపల్లి) చెందిన మెకానిక్ రాంపల్లి మధు దేవాలయాల అభివృద్ధికి రూ. 10,116 విరాళం కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటి సభ్యులు పోసిన సత్యనారాయణ, కస్తూరి రాములు, గుర్రాల మల్లారెడ్డి, పసరగొండ సదానందం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి మాధవి ని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

హుజురాబాద్ నూతన ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ముందుండాలని ఈ సందర్భంగా గంగాడి ఏసిపి ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాడ వెంకటరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, నరసింహ రాజు, తూర్పాటి రాజు, సంపత్ రావు, రాజు, బైరెడ్డి రమణ రెడ్డి, బత్తిని నరేష్, శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, కొండల్ రెడ్డి, తిప్పబత్తిని రాజు, పూర్ణచందర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## పిల్లలను అంగన్వాడీలో చేర్పించండి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి,శారీరక ఎదుగుదలకు అంగన్వాడీలో చేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి అంగన్వాడీ కేంద్రాలు పున: ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కార్ఖానా గడ్డ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ వేడుకలుపండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా అంగన్వాడీలో చేరిన పిల్లల తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 3 నుండి ఆరేండ్ల లోపు పిల్లందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్ తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. ఈ నెల 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కువ మంది చేరేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ పునః ప్రారంభం సందర్భంగా పిల్లలకు కోడిగుడ్డు బిర్యానీ సిద్ధం చేయగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడీపీఓ సబిత పాల్గొన్నారు.



## శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

శంకరపట్నం, ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయానికి బుధవారం నూతన చైర్మన్ గా కోరెం రాజిరెడ్డి, ధర్మకర్తలుగా తాడిచర్ల తిరుపతి, ఎర్ల తిరుపతి, మొకిరాల లక్ష్మణరావు, కే. రత్నం, రామగిరి తిరుమల మీస రవీందర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడారు శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయానికి తన వంతుగా అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు. ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు మౌళిక సదుపాయాలు పై దృష్టి సారించాలని ఆలయ పవిత్రతను కాపాడుతూ అభివృద్ధి కొరకు కృషి చేయాలని నూతన్నగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఆలయ ఈవో సుధాకర్ హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి ఆలయ మాజీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, నాయకులు బండారి తిరుపతి నలుగురు సదానందం గాజుల మహేష్ నాయిని రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏఈ ఉద్యోగం సాధించిన విద్యార్థిని సన్మానించిన గుండారం ఉపాధ్యాయులు.

.విద్యార్థులు ఎదిగితే ఉపాధ్యాయులకు ఆనందం

తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హ్మన్మడ్ల భాస్కర్

తిమ్మాపూర్, (ప్రభాత వార్త :

తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థి బోడపట్ల రజిత ఏఈ ఉద్యోగం సాధించి ఎల్ఎండి లోని సూపరిండెంట్ ఆఫీసులో ఏఈగా విధులు నిర్వహించడం తమకు ఆనందంగా ఉందని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హ్మన్మడ్ల భాస్కర్ అన్నారు. బుధవారం ఎల్ఎండిలోని సూపరిండెంట్ ఆఫీసులో తోటి ఉపాధ్యాయులు పొన్నం వనిత పాము చంద్రశేఖర్ తో కలిసి భాస్కర్ రజితను శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వీట్ల పంపిణీ చేశారు.అనంతరం హ్మన్మడ్ల భాస్కర్ మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలం మారుమూల ప్రాంతమైన నిరుపేద కుటుంబంలో పుట్టి గుండారం ఉన్నత పాఠశాలలో చదివి ఏఈ ఉద్యోగం సాధించి మిగతా విద్యార్థులకు రజిత ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అదృష్టంతో ఉద్యోగం రాదని కష్టపడితేనే ఉద్యోగాలు సాధిస్తామని అన్నారు. ఇశిశుగృహ నుండి శిశువు దత్తత కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 11 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు.అందుకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, రాజేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

రిగేషన్ డిపార్ట్మెంట్లో ఏఈ ఉద్యోగం సాధించి జన్మనిచ్చిన తల్లిదండ్రులు బోడపట్ల మల్లవ్వ మొండయ్య విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన గ్రామానికి పేరు తీసుకువచ్చిందని కొని యాడారు. గుండారం ప్రభుత్వ పాఠశాలలో చదివి వివిధ శాఖలలో ఉద్యోగం సాధించిన 11మంది విద్యార్థులను గతంలో సన్మానించామని అన్నారు. విధి నిర్వహణలో మంచి పేరు తీసుకురావాలని రజితకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం వనిత పాము చంద్రశేఖర్ డిఈ జ్యోతిశ్రీ ఏఈఈ సత్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి బాట

కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త:

కరీంనగర్ పద్మనగర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తామని తెలిపారు..రెండున్నర సంవత్సరాల పిల్లలని బడిలో చేర్పించాలని తల్లులకు తెలియజేశారు.అనంతరం గృహాలను సందర్శించి నలుగురు పిల్లల్ని కొత్తగా నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరిత,పిల్లలు వారి తల్లులు హాజరు అయ్యారు.



## రంగపేటలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రంగపేట గ్రామంలో బుధవారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుండి రాజు ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు ఇంటింటా బోనాలు చేపట్టి డప్పు చప్పులతో ర్యాలీగా బయలుదేరి దేవాలయానికి చేరుకుని పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని పాడి పంటలు పశువులు, పిల్లా పాపలు ప్రజలను ఆయురారోగ్యాలతో చల్లంగా చూడు తల్లి అంటూ ముదిరాజ్ కులస్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముదిరాజ్ కులస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## శిశుగృహ నుండి శిశువు దత్తత

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త:

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 11 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు.అందుకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, రాజేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## అమ్మ మాట, అంగన్వాడీ బడి బాట ప్రారంభం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల కేంద్రం లోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలు వేసవి సెలవుల అనంతరం బుధవారం రోజున పునః ప్రారంభం అయినట్లు అంగన్వాడీ టీచర్లు తెలిపారు. మొదటి రోజులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రం లో అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో పిల్లలకు, తల్లులకు ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ చేసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం 01, ధనలక్ష్మి 02, అనురాధ, 03, సంపూర్ణ, 04, ఇందిరా, ఆయాలు పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

శంకరపట్నం, ప్రభాతవార్త:

సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని రైతు వేదికలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై వివిధ గ్రామాలకు చెందిన 79 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.29.49 లక్షలు చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, దేవస్థానం చైర్మన్ కోరెం రాజిరెడ్డి దేవస్థానం మాజీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, బండారు తిరుపతి, కవ్వ స్వప్న, చింతరెడ్డి పద్మ, మొలంగూరు సదానందం, గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,



## అమ్మ మాట, అంగన్వాడీ బడి బాట ప్రారంభం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల కేంద్రం లోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలు వేసవి సెలవుల అనంతరం బుధవారం రోజున పునః ప్రారంభం అయినట్లు అంగన్వాడీ టీచర్లు తెలిపారు. మొదటి రోజులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రం లో అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో పిల్లలకు, తల్లులకు ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ చేసి వడ్డించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం 01, ధనలక్ష్మి 02, అనురాధ, 03, సంపూర్ణ, 04, ఇందిరా, ఆయాలు పిల్లలు, తల్లులు తదితరులు





# ప్రజాపాలన దరఖాస్తులు ఏమైనట్టు..?

## ప్రజల ఊసురు ఎందుకు పోసుకుంటున్నారు..

## జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ;;*

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధించిన తర్వాత రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజలు ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ని రకాలుగా దోపిడికి గురైనారో..? ఎంత వెనుకబాటుకు గురైయ్యారో..? ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులకు తెలియంది కాదా. అప్పుడే మీరే.. ఇప్పుడే మీరే.. మరిందల్లా ప్రజల బ్రతుకుల్లు కాదు..? మీరు మాత్రమే రాజకీయ పార్టీలు మారారు. అప్పుడు అధికారంలో మీరే.. ఇప్పుడు అధికారంలో మీరే.. ఎప్పుడైన ప్రజలు అధికారంలోకి వచ్చారా..? అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు ఆత్మవలోకనం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర జెడిఎస్ కార్యదర్శి వాసు వడ్లూరి బుధవారం హుజురాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అధికార ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాస్త్రీయ కోణంలో ఫార్మట్లు రూపొందించి, గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఒకసారి కాదు.. రెండు సార్లు అట్టహాసంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు అర్హత కల్గిన వారందరికి.. ఇళ్లు కావాలా నాయనా..? పెన్షన్ కావాలా.. రేషన్ కార్డులు కావాలా..? రాజీవ్ యువశక్తి పథకం కావాలా..? ఉచిత విద్యుత్ కావాలా.. సబ్సిడి గ్యాస్ కావాలా..? ఫార్మట్‌లలో అనేక అంశాలను పొందుపర్చి, పేరు, ఊరు, వార్డు ఇంటినెంబర్‌తో పాటు రాసీ ఏం కవాలో.. అవసరం అన్నింటిపై ట్రిక్ చేసుకోమన్న సర్కారు యడాదిన్నర కాలం గడిచిపోయిన ప్రజలు ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కంప్యూటర్‌లో పొందుపర్చారా..? ఒకవేళ పొందుపరిస్తే ప్రజలను మళ్లి మళ్లి దరఖాస్తులు చేసుకోవాలని ఎందుకు అధేశాలు జారీ చేస్తున్నారు. ప్రజల ఊసురు ఎందుకు పోసుకుంటున్నారని జెడిఎస్ రాష్ట్ర నేత వాసు వడ్లూరి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఒక సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి మీసేవ సెంటర్‌కు వెళ్లి దరఖాస్తులు చేసుకోవడానికి 200-300 రూపాయల వరకు వృధా ఖర్చుల



పాలవుతున్నారని, ఆరోజు పొద్దంత కూలీ పొగట్టుకుని కొందరు. సూదుర ప్రాంతాల నుండి సొంత ఊరికి రావడానికి మరికొందరు ప్రభుత్వ అనిచిత విధానాల వల్ల ప్రజాపాలనలో తీసుకున్న నిర్ణయాలు, ప్రజలకు ఏ మేరకు మేలు చేసాయో..? ప్రభుత్వం పునరాలోచించాలని, ఒక ఇంటి యజమానితో ఇప్పటికే మూడు సార్లు దరఖాస్తు పెట్టించుకున్న గ్రామాలలో అర్హులైన పేదలకు మూడు రూపాయల మేలు జరగలేదని జెడిఎస్ నేత వాసు వడ్లూరి ప్రభుత్వ పాలనపై ఎద్దేవ చేసారు. ప్రభుత్వ కార్యలయాలలో మున్సిపాలిటీలలో నాయకుల మాటలు నమ్మి, దరఖాస్తు చేసుకున్న ప్రజలు కంప్యూటరీకరణ జరగని కారణంగా కొత్త రేషన్ కార్డులు, వాటిలో మార్పులు చేర్పులు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికే పలుమార్లు కూలీ, నాలి చేసుకుని బ్రతికే ప్రజల సమయాన్ని ప్రభుత్వం సమయాన్ని వృధా చేసిందని, ప్రజపాలన సదస్సులు పూర్తిగా విఫలమయ్యాని జనతాదళ్ (సెక్యూలర్) పార్టీ జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి తీవ్రంగా విమర్శించారు. కంప్యూటరీకరణ చేయలేని అధికార యంత్రాంగం ప్రజల నుండి అలాంటప్పుడు దరఖాస్తులను ఎందుకు స్వీకరించారని ఒకవేళ కంప్యూటరీకరణ చేసినట్లు మీరు నిరూపిస్తే.. మాటామాటికి ప్రజలను దరఖాస్తులు చేసుకోమని మీ సేవా కేంద్రాలకు ఎందుకు పంపిస్తున్నారని వాసు ప్రశ్నించారు. మొదటి దఫాలో మీసేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్న కొంత మందికి మాత్రమే మేలు జరిగిందని, 60శాతం మంది ప్రజలు ఈరోజు వరకు అష్టకష్టాలు పడుతున్నారని ప్రజాపాలనలో గ్రామపంచాయితీలలో తీసుకున్న దరఖాస్తులను, మున్సిపాలిటీలలో తీసుకున్న దరఖాస్తులను ప్రభుత్వం, అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కంప్యూటరీకరణ చేయాలని జెడిఎస్ నేత వాసు వడ్లూరి డిమాండ్ చేసారు.

# ఏం.. రానను కున్నారా..? తిరిగి రాలేననుకున్నారా..?

## బింబేలిత్తెస్తున్న కరోనా కేసులు..

## 7121ఆక్టివ్ కేసులు, 24గంటల్లో ఆరుగురు మృతి..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

ప్రాచీన భారతదేశ నాగరికతకు అలవాటు పడి తరతరాలు గడిచిన 19వ శతాబ్దానికి వచ్చే సరికి భారతదేశంలో ప్రాశ్ఛ్యత నాగరికత పొకడలు చోటు చేసుకోవడం పాశ్చత ఆహారపు అలవాట్లను ఎంచుకుని, ఆధునిక పొకడలతో శుభ్రత, పరిశుభ్రత పాటించకుండా మనిషి విచ్చవిడిగా జీవనం కొనసాగిస్తున్న తరుణంలో 2019-20 ప్రాంతంలో పొరుగు దేశాల నుండి భారతదేశంలోకి అడుగుపెట్టిన కరోనా వైరస్ ప్రాశ్చాత్య దేశాలతో పాటు భారతదేశంలో లక్షలాది మందిని పొట్టన పెట్టుకుంది. కరోనా మహమ్మరిని అరికట్టడానికి ప్రపంచ దేశాలలోని శాస్త్రవేత్తలతో అక్కడి ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం భారతీయ శాస్త్రవేత్తలు చేసిన కృషి వల్ల కరోనా వైరస్ కట్టడికి మూడు రకాల డోస్‌లను తయారు చేసి, మన దేశంలోని 140కోట్ల ప్రజలతో పాటు ప్రపంచ దేశాలలోని ప్రజలను మనం తయారు చేసిన వ్యాక్సిన్‌ను ఆ దేశాలకు సరఫరా చేసి, వారందరి ప్రాణాలను కాపాడిన ఘన చరిత్ర ఈ భూ మండలంలో ఒక్క భారతదేశానికే దక్కింది. కరోనా వైరస్ మనదేశంలో అడుగుపెట్టక పసిపిల్లలు మొదలుకుని, వృద్దుల వరకు మనము మన వ్యక్తి పరిశుభ్రత, మన ఇంటి పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అన్నింటికి విలువలు ఇచ్చి, రోడ్లపై తినుబండరాలు కొనగోలు చేయకుండా ఇండ్లలోనే శుభ్రత పాటిస్తూ ఆహారపు అలావాట్లను మార్చుకున్న మనం. నాలుగు సంవత్సరాల పాటు ఆరిద్రపు పురుగులా, పాలలో కలిసిఉన్న నీటిని బయటకు తీసే హంసలా జీవన విధానాన్ని కొనసాగించాం. అలాంటిది గత రెండు సంవత్సరాలుగా తిరిగి ఎప్పటి చిప్ప వెనుగులోనే వేసినట్లుగా పాత రోజుల్లోకే అడుగు పెట్టడంతో బయటి దేశాలతో పాటు మన దేశంలో కరోనా కేసులు గత మూడు మాసాలుగా రోజు రోజుకు పెరిగిపోతున్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. కరోనా మహమ్మరి మరోమారు మన దేశంపై పంజా విసిరుతూ.. ఏం రాననుకున్నారా..? తిరిగి రాలేననుకున్నారా..? మీరు మనిషులు మారుతారని తెలుసుకుంటారని చిన్న గ్యాప్ ఇచ్చానంతే.. ఇప్పటికైన పద్దతులు మార్చుకుని, ఆరోగ్యంగా జీవించాలని, లేని పక్షంలో పాత పరిస్థితులే దాపరిస్తాయని మనల్ని హెచ్చరిస్తుంది. ఇప్పటికే దేశంలో కరోనా కేసులు పెరిగిపోతున్నాయి. బుధవారం కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాలలో ఇలా

ఉన్నాయి. గడిచిన 24గంటల్లో కొత్తగా 306 కేసులు నమోదు అయ్యాయని, అత్యధిక కేరళలో 170, గుజరాత్‌లో 114, దేశ రాజదాని ఢిల్లీలో 66మందికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు వెల్లడించింది. దేశంలో ప్రస్తుతం 7121 కరోనా కేసులు ఆక్టివ్‌లో ఉండగా, ఒక్క కేరళలోనే 2223 కేసులు, గుజరాత్‌లో 1223, ఢిల్లీలో 757 కేసులు, పశ్చిమ బంగాల్ 747, మహారాష్ట్రలో 615 కేసులకు చికిత్స ఉందిస్తుండగా మన సమీప రాష్ట్రంలో 72 కేసులు, తెలంగాణలో 11 కేసులు నమోదుకాగా, గడిచిన 24గంటల్లో కరోనా వైరస్ వల్ల ఆరుగురు మృత్యువాత పడ్డట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.

ఇకపై ఢిల్లీలో మంత్రులకు కోవిడ్ పరీక్షలు తప్పనిసరి..

దేశ రాజదాని ఢిల్లీలో బుధవారం నుండి ప్రదాని మోడితో సమావేశమయ్యే మంత్రులకు, ఉన్నతాధికారులకు ఎవరైన ఆర్‌టి-పిసిఆర్ తప్పనిసరి చేసినట్లు తెలుస్తుంది. దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో కరోనా వైరస్ వ్యాధి వేగంగా వ్యాపిస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికి దేశవ్యాప్తంగా కరోనా వ్యాధి సోకి ఇప్పటికి 65 మంది మృతి చెందినట్లు ఘణంకాలు వెల్లడిస్తున్నాయి. దేశవ్యాప్తంగా తిరిగి కరోనా వైరస్ రోజు రోజుకు అనేక రాష్ట్రాలలో విజృంభిస్తుండడంతో కేంద్ర ఆరోగ్య శాఖ ఆయా రాష్ట్రాల వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేసింది. వర్షకాలం మొదలవుతున్న ఈ తరుణంలో కొత్త నీరు రావడం, వైరస్ గాలిలో అధికంగా ఉండడం జలుబు, రొంపి,



జ్వరం, దగ్గుతో అనేక లక్షణాలు ముక్కు నుండి కారడం, కళ్లు మంటలు మారడం ఎలాంటి లక్షణాలు కనిపించిన సంబందిత ప్రభుత్వ ఆసుపత్రులలో పిసిఆర్ పరీక్షలు చేయించుకుని, వైద్యుల సమక్షంలో ఉండాలని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. విధిగా మొఖాలకు మాస్కులు ధరించి, ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 65మరణాలు సంబంవించడంతో భారత ప్రభుత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కరోనా వైరస్ పట్ల ప్రతి వ్యక్తి అప్రమత్తంగా ఉండి, ప్రాణాలను కాపాడుకోవాలని ప్రభుత్వాలు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి.

# హుజూరాబాద వార్త



# మున్సిపాలిటీలోని విలీన ప్రాంతాలకు మహార్ధశ..

## 100రోజుల ప్రణాళికలో..

## రూపరేఖల మార్పు..

## కమీషనర్ మహ్మద్ అయాజ్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి 100 రోజుల ప్రణాళికలో ఇచ్చిన నియమ నిబంధనలకు లోబడి కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని విలీన ప్రాంతాలకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని,




అధిక నిధులు కేటాయించామని, ఆ ప్రాంతాల రూపేరేఖలను కార్పోరేట్ స్థాయిలో రూపుదిద్దుతామని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి ప్రాంతాలతో పాటు అయ్యప్ప స్వామి టెంపుల్ ఏరియా, జర్నలిస్టుల కాలనీ, మారుతినగర్ ఏరియా ప్రాంతాలలో సంపూర్ణ డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్య పనులకు సర్వే నిర్వహించారు. అవసరమైన చోట్ల రోడ్డు, డ్రైనేజీల ఎస్టిమేట్ వేయించి, సిడిఏంఎ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని కమీషనర్ అయాజ్ వెల్లడించారు. జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలోని 151 మున్సిపాలిటీలలో పన్నుల వసూళ్లలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందని, అందుకు అభినందించిన ప్రభుత్వం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని కమీషనర్ హర్షం వ్యక్తం చేసారు. మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే చేపడుతామని, మారుతినగర్ సమీపంలో రోడ్లపై బొందలు, ముళ్లకంపల వల్ల డ్రైనేజీ వాటర్ పోకుండా అడ్డుకుంటున్నాయని, ముళ్లపొదల చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అదనంగా 5శాతం ఇచ్చి రిబేట్‌ను సద్వినియోగం చేసుకుని ఆస్తిపన్ను చెల్లించి మొదటి స్థానంలో నిలచిందన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిదిలోని పట్టణ ప్రజలకు అన్ని వార్డులలో మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా కృషి చేస్తున్నామన్నారు. వీణవంక రూట్లలో అమరవీరుల చౌక్‌లో చేసిన విధంగా అక్కడ చౌరస్తా ఏర్పాటు చేస్తామని హౌసింగ్ బోర్డు కాలనీ పార్క్‌లో యోగా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు కమీషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అతి వేగంగా వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కత్తుల మహేందర్, కానిస్టేబుల్ చిట్టిబాబు బ్లూకోట్ విధులు నిర్వహిస్తూ ఉండగా మంగళవారం ఉదయం 4.30 గంటలకు రాపర్తి అనిల్ అనే వ్యక్తి హీరో హోండా బైక్ పై గాంధీ చౌరస్తా నుండి హుజురాబాద్ కి వెళ్తూ అతి వేగంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ రోడ్డుపై కట్లు కొడుతూ వెళ్ళాడు. ఆ సమయంలో ప్రజలు ఉన్నట్లయితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి వీణవంక మండలం కల్లుపల్లె గ్రామానికి చెందిన రాపర్తి అనిల్ అనే వ్యక్తిగా గుర్తించి అతనిపై కేసు నమోదు చేశారు.

# 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహణ

**◉ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈనెల 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పీఎం జన్ మాన్, డిఏజేజీయూఏ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మాన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ్ మహా అభియాన్, డిఏజెజియూఏ (దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్) కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న బట్టుపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకున్నామని, వీటిలో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్ , రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా



సంబంధిత గ్రామాలలో జూన్ 20 నాడు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే.సంగీత ,జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలి

**▶జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు. బుధవారం పెద్దపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2 డోసులు కలిగిన రోటాసిల్ వ్యాక్సిన్ వాయిల్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, రోటాసిల్ వ్యాక్సిన్ ను 6 వారాల వయస్సు గల శిశువుకు ఓవివి, పెంటా వాలెంట్ యొక్క మొదటి డోసు తో పాటు ఇవ్వాలని అన్నారు. రెండవ డోసు 10 వారాలకు, మూడవ డోసు 14 వారాల వయస్సు గల పిల్లలకు నోటి ద్వారా 2 యం.ఎల్ డోసు ను ఇవ్వాలని అన్నారు. ఈ రోటా సిల్ వ్యాక్సిన్ మూడు డోసులు ఇవ్వాలని, బూస్టర్ డోసు అవసరం లేదని అన్నారు. రోటా వైరస్ సోకిన యెడల చిన్న పిల్లలలో తీవ్ర నీళ్ళ విరోచనాలతో పాటు జ్వరం, వాంతులు,.కొన్ని సార్లు కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఈ నీళ్ళ విరోచనాలు అదికంగా కావడం వలన ఆసుపత్రిలో చేర్చవలసిన అవసరం కావచ్చు లేదా మరణం సంభవించవచ్చుని, కావున ఈ వ్యాధి నిరోథక టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సిహెచ్అండ్ఐ), డాక్టర్ స్వాతి భాను, వైద్యాధికారి, అఖిల విసిసిఎం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో అభివృద్ధిలో పరుగులు పెడుతున్న భారత్

**⬟ సిర్పూరు బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

11 ఏళ్ల ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని సిర్పూరు బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బిజెపి పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవితో కలిసి హరీష్ బాబు మాట్లాడారు. ప్రధాని మోడీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో భారత్ 3వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ బటన్ నొక్కితే రైతుల ఖాతాల్లో నగదు పడతాయని, తెలాంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కితే రైతుల ఖాతాలు ఖాళీ అవుతాయని ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సింధూరుతో శక్తివంతమైన దేశంగా భారత్ నిలిచిందని, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఫైటర్ జెట్లను తయారు చేసుకునే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు.దేశంలోని 81కోట్ల మందికి ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ వారి ఆకలిని తీరుస్తున్న ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్న ఆయన 55కోట్లమంది జంధన్ ఖాతాల్లోకి సంక్షేమ పథకాలను నేరుగా జమచేశారని గుర్తు చేశారు. అభివృద్ధి పనులను ఈ టెండర్ల ద్వారా నిర్వహిస్తూ అవినీతిరహిత సమాజ నిర్మాణానికి పాటు పడుతోందని స్పష్టం చేశారు. రైతుల ఆదాయాన్ని 54రెట్లు పెంచడం జరిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతీ ముగ్గురు



ఎంపి, ఎమ్మెల్యేల్లో ఒక మహిళను చూడబోతున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ యూనివర్సిటీ, పసుపుబోర్డు ఏర్పాటు, ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం, రైల్వే, రోడ్ల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించడం మోదీ పాలనకు రెఫరెండమన్నారు.ఆచరణ సాధ్యం కాని ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై పట్టు కోల్పోయారని, ఆరు నెలలుగా 50సార్లు డిల్లీకి వెళ్ళినా రాహుల్ గాంధీ అపాయింటుమెంటు ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదని, తెలంగాణాలో డబల్ ఇంజన్ సర్కారు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు కందుల సంధ్యా రాణి, జంగా చక్ర దర్ రెడ్డి,పల్లె సదానందం, అక్కెపల్లి క్రాంతి కుమార్, బెజ్జంకి దిలీప్ కుమార్, భూషణవేణి శ్రీనివాస్, కంకణాల జ్యోతిబసు, రేవెళ్ళి సందీప్, చాతరాజు రమేష్, కడారి అశోక్ రావు, సొదారి మహేందర్, రాజ్ కుమార్, గుడ్ల వెంకటేష్, నిర్మలదేవి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర పటానికి పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రశాంత్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకులకు అర్చక వెల్ఫేర్ బోర్డు ద్వారా రావాల్సిన ఫలాలను అందించడం కొరకు ఒక బ్రోచర్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాండూరి దామోదరచార్యులు, జిల్లా ఉపాధ్యక్షులు వేటూరి శ్రావణ్ కుమార్, ఆచార్యులు జిల్లా ముఖ్య నాయకులు రుద్రపట్ల సత్యనారాయణ శర్మ, వివిధ మండలాల అధ్యక్షులు, అర్చకులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

# తైక్వాండో శిక్షణ శిబిరం ముగింపు

జూలపల్లి, ప్రభాతవార్త:



తైక్వాండో శిక్షణ శిబిరం ముగింపు సమావేశం పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా యువజన క్రీడా అధికారి ఆధ్వర్యంలో గత నెల రోజులుగా జడ్పీహెచ్ఎస్ తేలుకుంట మైదానంలో నిర్వహిస్తున్న తైక్వాండో శిక్షణ శిబిరం ముగింపు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం కే. రవీందర్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జనరల్ సెక్రటరీ దాసరి రమేష్ మాట్లాడుతూ నేర్చుకున్న ఈ విద్యను ఆత్మ సంరక్షణ సమయంలో మాత్రమే ఉపయోగించుకుంటూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచిపేరు తేవాలని తెలిపారు. అలాగే శిక్షణ ఇచ్చిన నేవూరీ సతీష్ కుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు కీర్తిశేషులు దాసరి రాజయ్య రిటైర్డ్ హిందీ పండిట్ పి. ఆర్. టి. యు. రాష్ట్ర నాయకులు వారి జ్ఞాపకార్థంగా ప్రతిభావంతులైన క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కే. సంజీవరెడ్డి, మహేష్ కుమార్, ఏ. రజిత, ఎమ్. శ్రీనివాస్, తల్లిదండ్రులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలి

**■జిల్లా రవాణా అధికారి పి.రంగారావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

స్కూల్ బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి పి. రంగా రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ఇతర విద్యాసంస్థలు పున ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అన్ని విద్యా సంస్థల యాజమాన్యులు తమ యొక్క స్కూల్ బస్సులు ఇతర వాహనాల ఫిట్నెస్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ప్రతి స్కూల్ బస్ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 35 కు అనుగుణంగా నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో అపరాధ రుసుము రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫార్సు చేయడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని దుర్గానగర్‌లోని ఆర్‌కె గార్డెన్‌లో సర్వేష్ డ్యాన్స్ ఇనిస్టిట్యూట్ సిల్వర్ జూబ్లి వేడుకలను ఘనంగా జరిగాయి. నిర్వాహకులు రామిల్ల సర్వేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, కాల్వ లింగ స్వామి, బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, సిహెచ్. ఉపేందర్, పిఎస్. అమరేందర్, దయానంద్ గాంధీ, దామెర శంకర్, సంకె రాజేష్, మంథని సంపత్, కనకం రమణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి, ప్రత్యేక ఆహ్వానితులుగా వరమని వర్షిణి, టోనికిక్, ఎస్‌విఆర్, గౌరేష్ సుదర్శన్, సరిత హాజరయ్యారు.

# సర్కారు పంతులు బడిబాట....

## ప్రైవేటు యాజమాన్యాల విద్యార్థుల వేట..



**ఉచిత వసతులపై ఉపాధ్యాయులు ప్రచారం**

**విద్యా ప్రమాణాలపై ప్రైవేటు ప్రచారం**

చొప్పదండి ప్రభాతవార్త, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా విద్యార్థుల సంఖ్యను పెంచాలని లక్ష్యంతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టగా సర్కారు పంతులు ప్రభుత్వ ఆదేశాల మేరకు బడిబాట పట్టడంతో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ ఉపాధ్యాయ సిబ్బందితో విద్యార్థుల వేటలో పడ్డారు ప్రభుత్వ ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వసతుల తో పాటు వారి పాఠశాల ప్రగతి పై ప్రచారం నిర్వహించగా ప్రైవేటు ఉపాధ్యాయులు పాఠశాలలకు సంబంధించిన ర్యాంకులను చూపుతూ వారి ప్రచారాలను ముమ్మరం చేసుకుంటున్నారు చొప్పదండి పట్టణంలోని హరికృష్ణ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల పాఠశాల తోపాటు ఆర్నకొండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రాగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాత్రమే విద్యార్థుల సంఖ్య ఫర్వాలేదు అనే విధంగా ఉంది చాకుంటా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తక్కువగా ఉంది విద్యార్థులు చేరాలంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు శక్తివంతం లేకుండా కృషి చేయాల్సి ఉంది ఇక ప్రాథమిక పాఠశాలల విషయానికి వస్తే చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలు మిన హాయిస్తే అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య నామమాత్రంగానే ఉంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు కూడా బాగా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాల్సి ఉంది కానీ బడిబాటను నామమాత్రంగా నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాల వినాధారి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎక్సలెంట్ హై స్కూల్ లిటిల్ ఐలాండ్ హై స్కూల్ గిర్వాణి విద్యాలయం భూపాల పట్నంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆర్నకొండలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యాలు గత 20 రోజుల నుండి రోజువారీగా విద్యార్థుల వద్దకు వెళ్లి అడ్మిషన్లను పెంచుకునే ప్రక్రియలో ప్రచారాన్ని చేపడుతున్నారు ఈ పాఠశాలలతో పాటు కరీంనగర్ నగరంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు కూడా చొప్పదండి మండలంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు ఇటు సర్కారుపంతులు బడిబాట పడితే ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థుల వేటలో పడి ఇప్పటికే అడ్మిషన్లు పూర్తి చేసుకున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులు మధ్యాహ్న భోజనం తదిత అంశాలపై ప్రచారం చేస్తున్నారు కొందరు తల్లిదండ్రులు సర్కారు బడిలో చదువులు సరిగా లేవని ఆరోపిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి పిల్లలను ఏ పాఠశాలలో చదివిస్తున్నారు తెలుపాలని కోరుతున్నారు సర్కార్ ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలను పాటించడం లేదని పాఠశాలలకు సరిగా రావడంలేదని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి అనే పద్యంలో ప్రభుత్వం కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది నిరుపేదలు చదివే పాఠశాలల్లో అన్ని రకాల వస్తువులను కూడా కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు

# చొప్పదండి వార్త



## జ్ఞాన సరస్వతి ఆలయంలో పల్లకి సేవ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అశేష భక్త జన సంద్రంలో పల్లకి సేవ నిర్వహించారు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమారులు నిర్వహించారు ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి వచ్చిన భక్తులకు పూజా కార్యక్రమాలను అర్చనను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు అనంతరం పల్లకి సేవ నిర్వహించగా అమ్మవారి నామస్మరణలో భక్తి పరవశంలో భక్తులు పల్లకి సేవలో పాల్గొన్నారు ట్ర స్మ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అమ్మవారికి నారికేళం సమర్పించారు జిల్లా శాఖ అధ్యక్షులు కోరం సంజీవరెడ్డి రాష్ట్ర నాయకులు పుల్లాల లక్ష్మారెడ్డి మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి మాజీ కోశాధికారి కూర్మాచలం రత్నాకర్తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనాలను అందించి తీర్థప్రసాదాలను వితరణగావించిన అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువు భక్తులు పాల్గొన్నారు

# పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

**పోలీసుల పనితీరు పరిశీలన**

**పెండింగ్ కేసులపై వివరాల సేకరణ**



**రామడుగు ప్రభాతవార్త,** రామడుగు మండలంలోని పోలీసుస్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ కు చేరుకోగానే కమీషనర్ కు స్టేషన్ ఎస్సై పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డ్ అందించిన గౌరవ వందనం స్వీకరించారు. హాజరు ఉన్న సిబ్బంది పరేడ్ , లాఠీ పరేడ్ నిర్వహించిన తీరును పర్యవేక్షించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు .తెలంగాణ పోలీసులు టెక్నాలజీ వినియోగంలో భాగంగా వినియోగించే సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్‌లో ఈసమన్ల జారీ మరియు అమలు, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్ , సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక మరియు ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ మరియు అప్లికేషన్‌లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి వాటిని రోజు వారి విధుల్లో విరివిగా వినియోగించాలన్నారు. పోలీసు స్టేషన్ కి కేటాయించబడిన వస్తువులను పరిశీలించారు. పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ను బ్లూ కోల్ట్స్ సిబ్బంది వినియోగించే తీరును పరిశీలించారు. ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్ ని పరిశీలించారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రామడుగు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటి కప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ , చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ , రామడుగు ఎస్సై రాజు లతో పాటు ఇతర అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్ వాడి లో పిల్లలను చేర్పించాలి

చొప్పదండి ప్రభాతవార్త,



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్వాడి వారోత్సవాలలో భాగంగా చొప్పదండి పట్టణంలోని అంగన్వాడి సెంటర్ మూడులో అంగన్వాడి లో పిల్లలను చేర్పించాలని ప్రచారాన్ని నిర్వహించారు ఈ మేరకు అంగన్వాడి ఉపాధ్యాయురాలు గొలిపెల్లి లలిత ఆయా సంబోజి లక్షి ్మ ఇల్లు ఇల్లు తిరుగుతూ అంగన్వాడీలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు అంగన్వాడీలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు అంగన్వాడి సేవలను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు అనంతరం అంగన్వాడి సెంటర్లో పిల్లలను తీసుకొని వచ్చి ఆటపాటలతో పలుఅంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సంబోజి పద్మ అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు కిషోర్ బాలికలు మహిళలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# పంటల దిగుబడిపై రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన సమావేశం

**చొప్పదండి ప్రభాతవార్త,** రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలు ఈ మేరకు చొప్ప దండి మండలములోని రుక్మపూర్ గ్రామంలో నిర్వహించారు వ్యవసాయ పరిశోధన స్థానం ,శాస్త్రవేత్త పి మధుకర్ రావు రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి, చెట్లని పెంచి పర్య వరణని కాపాడాలని సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తు అవసరం మేరకు రసాయనాలను ఉపయోగి చాలని ,రసిదుల్ని భద్రపరచాలని సూచించారు. అలాగే రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించు కోవాలని సూచించారు. వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డి శ్రావణి తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్ర ✓పరచండి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి అని సూచిం చారు . రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలిపారు.మండల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కె.శశికాంత్ రెడ్డి మాట్లాడుతు పశువులకు వ్యాధులు సోకకుండా టీకాలు వేయించాలి సూచించారు.మండల వ్యవసాయ అధికారి,



వంశీ కృష్ణ మాట్లాడుతూ రైతులు తమ విత్తనాని తామే తయారు చేసుకోవాలని సూచించారు, ఎరువులను అవసరం మేరకే వాడాలని సూచించారు, పచ్చిరొట్ట విత్త నాలను వేసి పూత దశలో కలియ దున్నాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ పరిశోధన స్థానం, కరీం ననగర్ శాస్త్రవేత్తలు డా. పి మధుకర్ రావు, డా. డి. శ్రావణి మరియు మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు కవిత, రమ్యజ్యోష్ణ,సంపత్,సాయి ప్రసన్న, మరియు సుమారు 130 రైతులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన పలువురు నాయకులు



**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సంఘం అధ్యక్షులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి నాయకులు మచ్చ రమేష్ గడమల్ల గంగారాం ఇరుకుల సంతోష్ మొగిలి రమేష్ తదితరులు కలిశారు ఈ సందర్భంగా కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం నుండి తీసుకోవలసిన లడ్డూలు ఎస్సైకి అందజేశారు

# మంత్రి వర్గంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు చోటు కల్పించాలి

◗మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య

వేములవాడ, ప్రభాతవార్త:

కాంగ్రెస్ అధిష్టానం, సిఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేసి మంత్రి వర్గంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు చోటు కల్పించాలని మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య అన్నారు. వేములవాడలోని సంఘ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి వేములవాడ శాసన సభ్యునిగా ఎన్నికైన ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక రమేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని అన్నారు. దేశానికి అన్నం పెట్టే కాపు కులస్తుల నుంచి ఆది శ్రీనివాస్ ఎన్నికైనప్పటికీ రాష్ట్ర అధిష్టానం గుర్తింపు ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, గౌరవ అధ్యక్షులు నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, వారల దేవయ్య, ఉపాధ్యక్షులు నామాల రాజేశం, మర్రిపల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, కోశాధికారి రామతీర్థం వెంకటేష్, ఇప్పపూల వినోద్, నామాల శేఖర్, శ్రీధర్, మీడియా కన్వీనర్ తోగరి కరుణాకర్, చిలుక దేవరాజు, బింగి మహేష్ తదితరులున్నారు.



# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి సదస్సులు

●తహసిల్దార్ శ్రీనివాస్

చందుర్తి జూన్ 11 ప్రభాతవార్త :

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు చందుర్తి తాహాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు, ఈ సందర్భంగా తాహాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు, ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు చందుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన భూభారతి కార్యక్రమానికి 73 దరఖాస్తులు,ఎన్గల్ గ్రామంలో నిర్వహించిన భూభారతి కార్యక్రమానికి 137 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్, సీనియర్ అసిస్టెంట్ అంజాత్, నాయకులు గోట్టే ప్రభాకర్, పులి సత్యం, చిరం తిరుపతి, కుసుంబ జనార్ధన్, సిబ్బంది కార్తీక్, తిరుపతి,హరీష్, శ్రీకాంత్ శివ, సురేష్ పర్శరాములు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట

చందుర్తి జూన్ 11 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం బాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఆటపాట ద్వారా సృజనాత్మక విద్యను అందించడం జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు, ఇంటింటా తిరుగుతూ చిన్నారులను నమోదు చేసుకున్నారు, నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలను పచ్చని మామిడి తోరణాలతో ముస్తాబు చేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, గసికంటి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప రామకృష్ణ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణానికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు ఎం.ఏ.హాజి బుధ వారం ఉదయం పరమ పదిం చారు. వారి కుటుంబ సభ్యు లను బిజెపి నాయకుడు పరామర్శిం చారు.ఈ సంద ర్భంగా హాజి బాయ్ మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా భగ వంతుణ్ణి కోరుకున్నారు. అనం తరం తన సంతాపాన్ని ప్రకటించి వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఆయా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సనుగుల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక

చందుర్తి జూన్ 11 ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఐదుగురు విద్యార్థులు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ తెలిపారు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కరీంనగర్ ఎల్ఎండి కాలనీలో జరి గిన కౌన్సిలింగ్ లో మహాత్మ జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు,వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ అభినం దించారు, మల్యాల చరణ్ తేజ్, బూర్ల స్వాగత్, గంగాధర శ్రీ హర్షిత, మేడదుల అవంతిక,ఏ గోళం రుత్విక గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభాతవార్త కోనరావుపేట:

కోనరావుపేట మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యల పరిష్కారానికి కోనరావుపేట ఎంపీడీవో శంకర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ ట్రెజరీలో పెండింగ్ చెక్కులు తక్షణమే క్లియర్ చేయాలని,పంచాయతీ ల నిర్వహణకు ప్రతి నెల నిధులు విడుదల చేయాలని కోరారు.ఆన్లైన్ హాజరు పై షోకాజ్ మెమోలు రద్దు చేయాలన్నారు. ఓపిను రద్దు చేసి జెపిఎస్‌గా మార్పు చేయాలని అన్నారు.జూనియర్ కార్యదర్శులకు ప్రొబేషన్ ప్రకటించా లన్నారు.సాధారణ నిధులకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు ఏర్పాటు చేయాలి.తరచూ అధికార కార్యాలయాలకు వెళ్లే పరిస్థితి ఉండటంతో ట్రావెలింగ్ అలవెన్సు మంజూరు చేయాలి.ఉపాధి హామీ సామాజిక తనిఖీ బాధ్యతల నుంచి మినహాయింపు ఇవ్వాలి.ప్రమోషన్లు, బదిలీలు, సీనియార్టీ జాబితాలు తక్షణమే పూర్తి చేయాలి. డి ఎస్ ఆర్ యాప్ వల్ల భద్రతా సమస్యలు ఉన్నందున హాజరు పద్ధతిని మార్చాలి.కార్యదర్శులు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేశామని, భవిష్యత్తులోనూ అదే విధంగా పనిచేస్తామని తెలియజేశారు. వెంటనే మా సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు పాల్గొన్నారు



# వేములవాడ వార్త

# మండలంలో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : ఎస్సై రమేష్

చందుర్తి జూన్ 11 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో మర్రిగడ్డ, నర్సింగాపూర్, చందుర్తి తదితర గ్రామాల్లో ఫర్టిలైజర్ దుకాణాల ను టాస్క్ ఫోర్స్ బృందం బుధవారం తనిఖీ చేసింది, బృందంలో చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ వ్యవసాయ అధికారు లు అనూష, సందీప్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఫర్టిలైజర్ యజమానులు తప్పకుండా స్టాక్ రిజిస్టర్ వినియోగించాలన్నారు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మండలంలో టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశారు, విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం సూచించిన ధరలకే విక్రయించాలన్నారు, మండలంలో అన్ని దుకాణాల యజమానులు నిబంధనలను పాటించా లన్నారు.నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రనికి చెందిన గడ్డం నారాయణ అనే వ్యక్తి అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన వైద్యానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కు మంజూరు చేయగా అట్టి చెక్కును బుధవారం లబ్ధిదారునికి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి,స్థానిక నాయకులతో కలిసి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతిస్తున్నారని, ప్రతి పేదవారి ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పెద్దలు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య,నాయకులు తర్రే మనోహర్,తర్రే లింగం, ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, దయ్యాల సీను,అభిలాష్,స్వర్గం పరంధాం, కట్కూరి దాసు, దాసరి గంగారాజం, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మ గౌరవాన్ని కాపాడిన కాంగ్రెస్ ప్రభుత్వం

◗ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిజ్జరపు శ్రీనివాస్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల ఆత్మ గౌరవాన్ని కాపాడి,బీసీ లకు గుడ్ న్యూస్ చెప్పాడం హర్షించ దగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బిజ్జరపు శ్రీనివాస్ పేర్కొన్నారు.పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ..ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా..స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు అమలు చేస్తామని తెలిపారని,అంతేకాకుండా పార్టీ పరంగా కూడా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని సీఎం స్పష్టం చేయడం బీసీల పట్ల కాంగ్రెసు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా శుభతరుణమని అన్నారు.ఈ నిర్ణయం బీసీల ఆత్మగౌరవాన్ని, రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచుతుందని,దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తుందని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

గోదావరిఖని ఏసిపి మడత రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో భద్రత చర్యలలో భాగంగా గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, పనితీరు, భద్రతసిబ్బంది పనితీరు, హాస్పిటల్‌ల లోని వార్డ్స్, పరిసరాలను సందర్శించి, పరిసరాలను పరిశీలించి భద్రతా చర్యలపై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం, భద్రత, ఇటీవల ఆసుపత్రి సిబ్బందిపై దాడి జరిగిన సంఘటనలు, రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఆసుపత్రుల నుండి పిల్లల కిడ్నాప్‌ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ, సింగరేణి ఆసుపత్రికి వివిధ ఆరోగ్య సమస్యలతో ఇతర కారణాలతో చాలామంది వస్తుంటారని, అదేవిధంగా కొంత మంది అనుమానాస్పదంగా హాస్పిటల్ ప్రాంతంలలో తిరుగుతుంటారని, గతంలో కొన్ని సందర్భాల్లో పిల్లలను అపహరించడం, చికిత్స జరుగుతున్న సమయంలో ఎవరైనా మరణించిన సందర్భాలలో బంధువులు కుటుంబ సభ్యులు దాడులకు పాల్పడే అవకాశం ఉంటుందని, ముందస్తు భద్రత, రక్షణలో భాగంగా ఆస్పత్రి తప్పనిసరిగా సిసి ఎంట్రన్స్, ఎగ్జిట్‌మెయిన్‌రోడ్లపై, ఆస్పత్రి ఎంట్రెన్స్, ఎమర్జెన్సీ వార్డ్, చిల్డ్రన్‌వార్డ్, మెటర్నటీ వార్డ్, క్యాజువల్ వార్డ్ ల లో, వార్డ్స్ ఎంట్రెన్స్, ఎగ్జిట్ ప్రాంతాల లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు చూడాలని, పనిచేయని వాటిని మెయింటెనెన్స్ చేసి పనిచేసే విధంగా చూడాలని సూచించారు. హాస్పిటల్‌లు అని ప్రాంతాలు పూర్తి స్థాయిలో కవర్ అయ్యే విధంగా నిఘా లో ఉండే విధంగా హైరెజల్యూషన్ కలిగిన కొత్త సీసీ కెమె రాలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరుపై పూ ర్తి స్థాయి పర్యవేక్షణ ఉండాలని సూచించారు. హాస్పటల్ సెక్యూరిటీ సిబ్బంది ఎప్పుడూ అప్రమ త్తంగాఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు హాస్పటల్ పరిసరాలలో జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రుల ఆర్ఎంఓలు ,సూపరింటెండెంట్స్ ,ఆసుపత్రుల సిబ్బంది ఉన్నారు.

# మంథని వార్త

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన

జూలపల్లి, ప్రభాతవార్త:




జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామం ప్రకృతి వ్యవసాయం పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి భూసారం పెంచే సేంద్రియ ఎరువులు వాడాలని పశుసంపద కలిగిన, పచ్చి రొట్టెలు వేసే రైతులతో పాటు ఇతర రైతులు ఈ పథకానికి అర్హులు కావున ఆసక్తిగల రైతులు తమ యొక్క వ్యవసాయ భూమి నుండి మట్టి నమూనాలు సేకరించి తెలుకుంట రైతు వేదికలో తమ వివరాలు నమోదు చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి ప్రత్యూష, తెలుకుంట వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్మయి తెలియజేశారు.

## క్రమశిక్షణ ఉల్లంగిస్తే కఠిన చర్యలు

### యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడుని సస్పెండ్ చేసిన మండల అధ్యక్షుడు రొడ్డ బాపు

రామగిరి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ ఉల్లంగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపు అన్నారు. క్రమశిక్షణ ఉల్లంగించినందుకు యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ని సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు రొడ్డ బాపు బుధవారం ప్రకటనలో తెలిపారు . రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ గ్రామంలోని పార్టీకి చెందిన మహిళతో మరొక వ్యక్తిపై ఫోన్లో అసభ్య పదజాలంతో దూషించాడు. సదరు మహిళ పార్టీ హైకమాండ్ కు ఫిర్యాదు చేసారు . దీంతో కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు రొడ్డ బాపు హైకమాండ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నాయకుని పై షోకాజు నోటీసులు జారీ చేశారు . కాగా షోకాజు నోటీసులు జారీ చేసి మూడు రోజులు గడుస్తున్నా యువజన నాయకుడు వివరణ ఇవ్వని కారణంగా అతన్ని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు రొడ్డ బాబు తన లేఖ ద్వారా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పార్టీకి సంబంధించిన కొందరు వ్యక్తులపై యువజన నాయకుడు శ్రీనివాస్ అసభ్య పదజాలంతో దూషించినందుకు, శాంతియుత రాజకీయ విలువలను కాపాడే క్రమంలో అధిష్టానం ఆదేశాల మేరకు అతనికి షోకాజు నోటీసులు పంపించడం జరిగిందని ఆలేఖ లో రొడ్డ బాపు పేర్కొన్నారు .ఇకమీదట కాంగ్రెస్ పార్టీ చేసేటువంటి, అధికార, అనధికార కార్యక్రమాలకు హాజరు కాకూడదని, కాంగ్రెస్ పార్టీ ట్యాగును వాడ రాదని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ, నీతి నియమాలు పరిరక్షించడానికి వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. ఆదర్శవంతమైన రాజకీయం చేస్తూ, ఎప్పటికప్పుడు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రతి ఒక్క నాయకుడు ,కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్న కుమారి

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచే విధంగా చేయాలని జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్న కుమార్ అన్నారు. బుధవారం గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని మాట్లాడుతూ మంథని మాతా శిశువు ఆస్పత్రిలో నూతనంగా నియమితులైన స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ సోని గైనకాలజిస్ట్ సేవలు వినియోగించు కోవాలని ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు గద్దలపల్లి పీహెచ్సీ వైద్యాధికారి సృజన్, మాధురీ, ఏఎన్ఎంలు ఎంసీప హెచ్వీలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సింఎంకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి సిఎంఓకు తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. సత్తుపల్లి సింగరేణి డిస్పెన్సరీలో విధులు నిర్వహించిన స్టాఫ్ నర్సులని యధావిధిగా కొనసాగించాలని, టెండర్ యథావిధిగా కొనసాగించి, ఉద్యోగ భద్రత కల్పించి, వారినే కొనసాగించాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు.

## జూలపల్లిలో విత్తన,ఎరువులు,పురుగుమందుల దుకాణాలు తనిఖీ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో వ్యవసాయ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో విత్తన రిజిస్టర్లను, బిల్లు బుక్కులను మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, కానిస్టేబుల్స్ రాజేందర్, మనోహర్ పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా విత్తనం కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిషేధించిన కలుపు మందు గ్లైఫోసేట్, బిజి3 విత్తనాలను విక్రయించవద్దని షాపు యజమానులకు ఆదేశించారు. రైతులు విత్తనాలు దళారుల వద్ద కాకుండా లైసెన్స్ కలిగిన షాపుల్లో కొనుగోలు చేసి రసీదులు పంటకాలం పూర్తయ్యేంతవరకు భద్రపరుచుకోవాలని సూచించారు.

## జిఎల్‌బికెఎస్ నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్‌కు ఐఎఫ్‌టియు అనుబంధ జిఎల్‌బికెఎస్ నేతలు బుధవారం వినతి అందజేశారు. సింగరేణిలో అనేక సంవత్సరాల నుండి విజిలెన్స్ డిపార్ట్మెంట్ వద్ద విచారణ నిమిత్తం వందలాది కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటి పరిష్కారం ఇప్పటి వరకు జరగలేదని, బాధితులంతా తమ గోడును ఎవరికి చెప్పుకున్నా యాజమాన్యం స్పందించడం లేదని అన్నారు. చివరికి ఆ బాధితులు అంతా ఇవాళ అనేక నిరసన రూపాల్లో తమ అసహనాన్ని, నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారని, వీరి ఓపికను సింగరేణి యాజమాన్యం పరీక్షకు పెడుతుందని, సింగరేణి యజమాన్యం మొండి వైఖరిపై విడనాడేలా అందుకు సహకారం అవసరమని, ప్రభుత్వంతో, యజమాన్యంతో వీరి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐ.కృష్ణ, ఎస్.వెంకటేశ్వర్ రావు, టి.శ్రీనివాస్, జె.సతీరామయ్య, బ్రహ్మానందం తదితరులున్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి

జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రత్ననరేష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని జార్జిరెడ్డి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రత్న నరేష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యల అధ్యయనం కోసం జార్జి రెడ్డి పిడిఎస్‌యు జిల్లా కమిటీ బృందం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా చాలా కళాశాలలో డ్రింకింగ్ వాటర్, వాష్ రూమ్స్ సదుపాయాలు లేవని తెలిపారు. ప్రహరీ గోడలు లేకపోవడంతో భద్రత లేకుండా పోతుందని అన్నారు. భవనాలను ఆధునిక విద్యా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని కోరారు. జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం జార్జిరెడ్డి పిడిఎస్‌యూ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అశ్విత్, నాగేందర్, రాజు, దినేష్ తదితరులున్నారు.

## శ్రీనుబాబును సన్మానించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.




మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే బుధవారం కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీపీసీసీ నాయకులు పాల్గొన్నారు.

# చల్లంగా చూడు పోచమ్మ తల్లి ...

* గ్రామ గ్రామాన పండుగ వాతావరణం
* గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు
* ముస్తాబైన ఆలయాలు
* వాతావరణం చల్లబడటంతో ముందుగానే బోనాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాలు పెద్ద ఎత్తున ప్రారంభమయ్యాయి. అన్ని గ్రామాలు, పట్టణాల్లోని ఆలయాలను ఆలయ కమిటీలు గ్రామస్తులు సిద్ధం చేశారు.ఆషాఢం అంటేనే బోనాల సీజన్.. పల్లెల్లో అయితే ఇంటింటా పండుగే. గంగమ్మ, పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ బోనాలతో పల్లె, పట్నం అనే తేడాలేకుండా ప్రతి చోటా బోనాన్ని ఎత్తుకుంటున్నారు. బైండ్ల పూజారుల ,పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలతో జిల్లా ప్రజలు బోనాల్లో మునిగి తేలుతారు.ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ప్రారంభమయ్యే గ్రామ దేవతల పండగ ఈసారి ముందుగా వర్షాలు కురిసి వాతావరణం చల్లబడటంతో గ్రామాలలో ముందుగానే గ్రామ దేవతలకు ప్రజలు మొక్కులు చెల్లించుకుంటున్నారు.గ్రామ గ్రామాన ఆషాడం నుంచి శ్రావణమాసం వరకు గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా బోనాల జాతర కొనసాగుతాయి. ఏ గ్రామంలో చూసిన మామిడి తోరణాలతో అలంకరించిన ఇంటి పరిసరాలు బంధువుల రాకతో ఇల్లు కళకళలాడతాయి ఆది, బుధ, గురువారాలలో పెద్ద ఎత్తున బోనాలను తీస్తారు మూడు రోజులు అమ్మవారికి ఇష్టమైన రోజులు



కావడంతో కుల సంఘాల ప్రజలు డప్పు చప్పులతో బైండ్ల పూజారుల , పోతరాజుల విన్యాసాలతో యువతి యువకుల ఆటపాటలతో మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని మేకపోతులను వెంటపెట్టుకొని పెద్ద ఎత్తున గ్రామ దేవతల ఆలయాలకు తరలివచ్చి మేకలు జడితిచ్చిన (అమ్మవారికి అర్పించటం) అనంతరం యాటలను (కోళ్ళు,మేకలు) బలిచ్చి,(గావు పట్టి) ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షి ణ చేసి అమ్మవార్ల విగ్రహాలపై పసుపు,కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకుంటారు.అమ్మవారి కరుణ కోసం శాఅమ్మవారికి బోనం తో పాటు కల్లుతో శాఖ పోసి గ్రామదేవతలకు ముట్టజెపుతారు కల్లు అందుబాటులో లేకపోతే నీళ్లు,చక్కెర, బెల్లం తో తయారు చేసిన శాఖం అమ్మవారికి సమర్పించి ఇంటిల్లిపాదీ తీర్థంలా స్వీకరిస్తారు.వాతావరణం లో మార్పుల వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా చూడాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని అమ్మవారిని కోరుకుంటారు.

## మృతుని కుటుంబ సభ్యులకు బిజెపి, టిజిపిఏ నాయకుల పరామర్శ

ధర్మారం ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం లో 2025 జూన్ 11న దొంగతుర్తి గ్రామానికి చెందిన బి జె పి జిల్లా నాయకుడు కాల్వ కుమార్ తండ్రి ఇటీవల గుండెపోటుతో మరణించగా బుధవారం బి జె పి ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జీ కన్నం అంజయ్య బి జె పి నాయకులతో కలిసి కుమార్ ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. అంతకు ముందు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, టి జి పి ఏ పెద్దపల్లి జిల్లా నాయకులు సుంచు మల్లేశం, పేరెంట్ ఆవుల రమేష్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి జె పి నియోజకవర్గ నాయకులు కొమ్ము



రాంబాబు, జిల్లా నాయకుడు మేడ వేణి శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు తీగుళ్ల సతీష్ రెడ్డి, సందినేని లక్ష్మణ్, రేండ్ల శ్రీనివాస్, గుండ సత్యనారాయణ రెడ్డి, ఆకుల లక్ష్మణ్, సాగంటి నర్సయ్య, దేవసాని రాజయ్య, పల్లె లక్ష్మణ్, కర్రే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే బోధన

◆జిల్లా విద్యాధికారి రాము

ధర్మపురి,ప్రభాతవార్త:



తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత గల ఉపాధ్యాయులచే బోధన ఉంటుందని జిల్లా విద్యాధికారి కె రాము అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలం, కమలాపూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికున్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ తో పాటు నోటు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల ఉపాధ్యాయుడు రాజేష్ తమ ముగ్గురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడంతో సదరు ఉపాధ్యాయుడిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని సీతాలక్ష్మి మ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు సొసైటీ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ షాప్ ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్( పిడి) గ్రామం లో రైతు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ స్టాక్ పాయింట్ విక్రయ కేంద్రాన్ని రైతు పరస్పర సహాయ సహకార సంగం చైర్మన్ గాదె హనుమన్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్లు మాట్లాడుతూ రైతు సంఘంలో రైతులు నాణ్యమైన విత్తనాలను,పురుగు మందులను పొంది అధిక దిగుబడులు పొందాలన్నారు. రైతు సొసైటీలో కల్తీ లేని విత్తనాలు పురుగుమందులు లభిస్తాయని అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరవేని రమేష్, మాజీ ఉపసర్పంచ్ చిత్తారి అంజవ్వ, గుండు మల్లన్న దేవాలయ కమిటీ చైర్మన్ ఉస్కెమల్ల లచ్చయ్య, సంస్థ సీఈవో బైన రవి చందు, డైరెక్టర్లు,గ్రామ రైతులు మహిళా రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలో గల అయ్యప్ప స్వామి దేవాలయాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం శాలువాతో లక్ష్మణ్ కుమార్ ను సన్మానించారు మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, చీపిరిశెట్టి రాజేష్ ,రవి, ఆలయ వ్యవస్థాపకులు అశోక్ తదితరులు ఉన్నారు.

# ధర్మపురి వార్త

## పత్తిపాకలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో బడిబాట

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో 2025 జూన్ 11వ తేదీన పత్తిపాక గ్రామంలో యువశక్తి యూత్ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యులు,తమ గ్రామంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటా కరపత్రాలు పంచుతూ తమ ఊరిలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తల్లిదం డ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు నూతి మల్లన్న, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సరిత, కృష్ణమోహన్, శారద, స్వరూప యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు రేశవేణి మహేష్,ప్రధాన కార్యదర్శి రాకేష్,ప్రచార కార్యదర్శి నితిన్, రాకేష్, అభిషేక్, గణేష్ స్వామి, వర్కర్ అసోసియేషన్ అధ్యక్షులు మారం కనకయ్య,కొమరయ్య యువశక్తి యూత్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో అంగన్వాడీలో ప్రీస్కూల్ విద్య

■ అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి,జానకి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆటపాటలతో అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ప్రీస్కూల్ విద్యను అందించటం జరుగుతుందని అంగన్వాడీ సూపర్వైజర్లు జ్యోతి,జానకి లు అన్నారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా గొల్లపల్లి సెక్టార్ పరిధిలోని గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు,ఇబ్రహీం నగర్ సెక్టార్ పరిధిలోని ఇస్రాజ్ పల్లి లో రెండున్నర సంవత్సరాలు దాటిన పిల్లల ఇంటికి వెళ్ళి పిల్లలను అంగవ్వాడిలకు పంపించాలని అంగన్వాడి కేంద్రాలలో కల్పించే సదుపాయాలు వర్క్ బుక్స్,అసెస్మెంట్ కార్డ్స్ గురించి తల్లులకు వివరించారు పిల్లలను అంగవ్వాడిలలో చేర్పించే కార్యక్రమం ఈ నెల 17 వ తేది వరకు కొనసాగుతుందని సూపర్వైజర్లు తెలిపారు.పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలన్నారు ఈ కార్యక్రమంలో టీచర్లు హరిప్రియ, ఉమారాణి, అనంతలక్ష్మి మ్మ, విజయ ,జమున, పద్మ, సత్యమ్మ,పద్మ,ఆయాలు పాల్గొన్నారు

## నేడు గుల్లకోటలో భూభారతిపై అవగాహన సదస్సు

◗ ఇంచార్జి తహశీల్దార్ ఎ. అనిల్ కుమార్

ఎండపల్లి,ప్రభాతవార్త:

భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ భూభారతి చట్టం అవగాహన సదస్సు (గ్రామ సభ)లో పాల్గొని పరిష్కరించుకోవాలని ఇంచార్జి మండల తహశీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని గుల్లకోట లో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భూభారతి చట్టంపై అవగాహన సదస్సు (గ్రామ సభ) ఉంటుందని దరఖాస్తులు స్వీకరిస్తారని సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి భూభారతి చట్టం పరిధిలో వెంటనే పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున గుల్లకోట , రెవెన్యూ పరిసర ప్రజలు ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని వారు కోరారు,

# ఇందిరమ్మ లబ్ధిదారుకు ఇసుక సరఫరా

**◆కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేసేందుకు టోకెన్ పద్ధతి ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశం చారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మైనింగ్, రెవెన్యూ, గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీ రింగ్ అధికారులతో వివిధ రకాల ప్రభుత్వ భవనాలు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా విధానంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో ఇసుక అక్రమ రవాణా నిర్మూలించేందుకు టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాతో టోకెన్ల జారీ విధానంపై ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మ్యాపింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారుని గృహ నిర్మాణ అవసరాన్ని బట్టి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈలు ఇసుక టోకెన్ల జారీని చేపట్టాలన్నారు. ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తున్న ఇసుకపై నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు మైనింగ్ శాఖ ఏడి రాఘవ రెడ్డి, హౌసింగ్ పిడి గంగాధర్, పలు విభాగాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

**◆మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

గొల్లపల్లి, ప్రభాతవార్త:



పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చి వారి ముఖం లో సంతోషమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష      ్యం అని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు.రాష్ట్ర కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన లక్ష ్మణ్ కుమార్ మొట్ట మొదటి సారిగా గొల్లపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.395 మంది ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవిత కళ సొంతింటిని నిర్మించుకోవడమెనని మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక మొట్టమొదటి కార్యక్రమం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ చేయడం తో నిరుపేద కుటుంబాలలో సంతోషం చూశాక ఆనందంగా ఉందన్నారు.దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజా పాలన ప్రభుత్వం లో పేదింటి వారి కల నెరవేర్చాలని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టం జరిగిందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 400 నుండి 600 స్క్వేర్ ఫీట్ వరకు ఇంటిని నిర్మించుకోవాలని జియో టాగింగ్ చేసిన ఇంటికి నిర్మాణం అయిన ప్రాకారంగా ప్రతి సోమవారం బిల్లులు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. నియోజక ౕవర్గంలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా పెంచుకోవడం జరిగిందని అలాగే గొల్లపల్లి మండలంలోని అబ్బపూర్ ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారుల ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని నిర్మాణం ప్రారంభించని వారు తొందరగా ప్రారంభించుకోవాలని అర్హత ఉండి మంజూరు కాని వారికి ప్రతి ఒక్కరికి ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీవో మధుసూదన్, పి డి హౌసింగ్ ప్రసాద్,తాహసిల్దార్ వరంధన్ , ఎంపీడీవో సామ రాంరెడ్డి, ఎంపీ ఓ సురేష్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి కిశోర్,మార్కెట్ చైర్మన్ భీమసంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బ్రహ్మణ వసతి గృహాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది

**- వసతి గృహానికి రూ.10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:

రాజన్న క్షేత్రంలో సామాజిక సేవలో బ్రాహ్మణుల కోసం ఒక వసతి గృహం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో శంకర మఠం వెనుకభాగంలో వేములవాడ అనువంశిక అర్చక ట్రస్ట్, బ్రహ్మణ నిత్యాన్న సత్రం వారి ఆధ్వర్యంలో అభినవ విద్యా తీర్థ సదనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై భూమి పూజ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ బ్రహ్మణ వసతి గృహ నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 10లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం అనేక మంది వివిధ కులాల వారీగా సత్రాలు నిర్మాణం చేసుకోవడం జరుగుతుదంని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో నా సొంత ఎజెండా అంటూ ఏమీ లేదని అన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి 150 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రాజన్న ఆలయంలో 10వేల మంది వచ్చిన భోజనం చేసేలా అధునాతన అన్నదాన సత్రం నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మణ నిత్యాన్నదాన సత్రం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నామాల లక్ష్మిరాజం, రామతీర్థపు రాజు, గడ్డం నర్సయ్య, రేగుల మల్లికార్జున్, డాక్టర్ మధు రాధాకిషన్, ఈశ్వర గారి నరహరి శర్మ, బుడంగారి మహేష్, పురాణం రాము, మామిడిపల్లి వెంకటేశం, గర్శకుర్తి వెంకటేశం, చంద్రగిరి శరత్, గోపన్నగారి చందు, నమిలకొండ ఉమేష్, మధు, రఘునందన్, బ్రహ్మణ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.





# రోళ్ల వాగు ప్రాజెక్ట్ ప్రారంభానికి కృషి చేస్తా

**●ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

బీర్పూర్- ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రోళ్ల వాగు ప్రాజెక్టును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారుల అందరితో పాటు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తి అవుతుంది కానీ అటవీశాఖ అనుమతులు రానిదే గేట్లు బిగించే పరిస్థితులు లేవని హైదరాబాదులో పిసీసీఎఫ్ అధికారులను కలిసి ప్రాజెక్టు గేట్లు బిగించాలని ప్రాజెక్టు పరిస్థితి గురించి వ్యాధి పత్రం అందజేయగా వెంటనే స్పందించిన అధికారులు రోల్ల వాగు ప్రాజెక్టు సందర్శించడానికి రావడం సంతోషించదగిన విషయమని , ప్రాజెక్ట్ సందర్శించిన అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలిపారు. ప్రాజెక్టును సందర్శించిన అధికారులు( పిసిసిఎఫ్ )సువర్ణ ఐ ఎఫ్ ఎస్, శర్వానంద ఐ ఎఫ్ ఎస్ ప్రాజెక్టు సందర్శించిన తర్వాత వారు ప్రత్యేకంగా తెలుపుతూ ఒక ఫారెస్ట్ క్లియరెన్స్ మాత్రమే కాకుండా పర్యావరణ అనుమతులు కూడా అవసరమని కవ్వాల్ ప్రాజెక్టు దగ్గరలో ఉంటుంది,800 ఎకరాల వరకు అడవి ప్రాంతం ముంపుకు గురవుతున్న సందర్భంగా ఢిల్లీలో ఉన్న అటవీ శాఖ కార్యాలయం కేంద్రం నుండి అనుమతి తప్పనిసరి అని అధికారులు తెలిపారని అన్ని రకాల అనుమతులు అవసరమని ఇలాంటి పరిస్థితులను ఊహించే కేంద్రం లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తో సంప్రదించిన అని తెలిపారు. చాలామంది ప్రారంభానికి ఇలా గేట్లు పెడితే అలా అయిపోతుందని తెలుపుతున్నారని ఒక్కొక్కరిని ఇరిగేషన్ అధికారులు కలవడం ద్వారా ప్రాజెక్టు పూర్తి సమస్యలు తెలుస్తున్నాయని ఎంపీ సహకారం కావాలని కోరడం జరిగిందని తప్పకుండా సహకారం అందిస్తానన్నారని అందులో భాగంగానే ఇరిగేషన్ అధికారులు సహకారంతో సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్ట్ ప్రారంభానికి పూర్తి పర్యావరణ అనుమతులు అన్ని అవసరమని వచ్చినటువంటి అధికారులు సువర్ణ తెలిపారని జగిత్యాల శాసనసభ్యునిగా ప్రాజెక్ట్ పూర్తిగా చేయడానికి కృషి చేస్తానని అందులో భాగంగానే ప్రతి ఒక్క ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ వారి సలహాలు , సహకారం తీసుకుంటు ప్రాజెక్టు పని పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నానని జగిత్యాల నియోజకవర్గం ప్రజలకు ముఖ్యంగా బీర్పూర్ మండల ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు అనుమతులు అన్ని తీసుకొని గేట్లు పూర్తి చేయడానికి ప్రజల మద్దతు కూడా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ రవి ప్రసాద్,ఇరిగేషన్ అధికారులు నారాయణరెడ్డి, చక్రు నాయక్, అటవీశాఖ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**●ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం లోని కనగర్తి గ్రామంలో బుధవారం శ్రీ చెన్న కేశవ స్వామి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన 40 మంది లబ్ధిదారులకు పట్టాలను పంపించేసి నూతన ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు సకాలంలో నిర్మించుకోవాలని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు అదేవిధంగా గ్రామ ప్రజలు, నియోజకవర్గ ప్రజలందరూ వర్షాలు మంచిగా పడి పాడి పంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలందరికీ ఆ చేన్న కేశవ స్వామి అండదండలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ వైఫ్ ఎంపీపీ పిట్టల రవికుమార్ మాజీ ఎంపిటిసి చోప్పరి సారమ్మ రాజయ్య, పార్టీ అధ్యక్షులు ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊడిగే సదయ్య, కసిరెడ్డి మహేందర్ రెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ కో శ్రీనివాస్ జాగరి కిషోర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..



# మొదటి సారిగా జగిత్యాలకు వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు భారీ స్వాగతం

-మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా సన్మానం..

-జిల్లా నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన వేలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటిసారిగా జగిత్యాలకు వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు భారీ ఘన స్వాగతం పలికాయి. మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి పిలుపు మేరకు మొదటిసారిగా జగిత్యాలకు వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికేందుకు జగిత్యాల జిల్లాలోని నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జెండాల ఏర్పాటు తో పండుగ వాతావరణం నెలకొంది.స్థానిక ఇందిరా భవన్ నుండీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహిస్తూ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీతో పట్టణంలోని టౌన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు టపాసులు పేల్చి, సంబురాలు నిర్వహించారు.డీజె పాటలు. కార్యకర్తల నినాదాలు. వందలాది బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఆడ్లూరీ లక్ష్మణ్ కుమార్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓపెన్ టాప్ జీప్ లో జీవన్ రెడ్డి, జువ్వాడి నర్సింగ్ రావుపాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి, ప్రజలకు అభివాదం చేస్తూ, ర్యాలీ లో పాల్గొన్నారు.పాత బస్టాండ్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం టౌన్ హాల్ లో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి వందలాది మంది తరలివచ్చి, లక్ష్మణ కుమార్ ను శాలువాలతో సన్మానించారు.మొదటి సరిగా జగిత్యాలకు వచ్చిన కేబినెట్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోటీ పడ్డారు.పదేళ్ల నుండి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని నాయకులు కోరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మణ్ కుమార్ సమర్ధవంతముగా పని చేశారని, మంత్రిగా రాష్ట్ర ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తారని అన్నారు.గత శాసన సభ ఎన్నికల్లో సాంకేతిక కారణాలతో లక్ష్మణ కుమార్ ను ఓడించారుకాంగ్రెస్ పార్టీ సామాజిక సమతుల్యత పాటించాలనే సంకల్పంతో కేబినెట్ విస్తరణ చేపట్టారు.సామాజిక న్యాయం పాటించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది.42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసింది. రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందించాలని అన్నారు.దశాబ్ద కాలంగా బీ ఆర్ ఎస్ అరాచకాలను ఎదిరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని అన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..అందరి కృషి ఆశీర్వాదం తో మంత్రి పదవి దక్కింది.పనిలో నిజాయితీ గా ఉండాలి..పార్టీ కోసం పనిచేయాలి.రాహుల్ గాంధీ ఆలోచన విధానం తో సీఎం రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేసి, 42 శాతం రిజర్వేషన్ కల్పనకు కృషి చేస్తున్నారు.సుప్రీం కోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ చేపట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ..బీజేపీ పాలిత రాష్ట్రంలో ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేపట్టడం లేదు అని ప్రశ్నించారు.మీ కుటుంబ సభ్యుడిగా అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తాను.కష్టాల్లో తోడుగా నిలిచిన జీవన్ రెడ్డి సహకారం తో ముందుకు సాగుతానని,జీవన్ రెడ్డి కి అండగా నిలుస్తామని అన్నారు.ధర్మపురి, జగిత్యాల, వేములవాడ, కోరుట్ల, చొప్పదండి నియోజక వర్గాల కార్యకర్తలు, నాయకుల సలహాలు తీసుకుంటూ, అందరి సమస్యలు పరిష్కరిస్తారని లక్ష్మణ కుమార్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావు, ఆకుల లింగా రెడ్డి, కరం చాంద్,బండ శంకర్, షాకీర్, గాజంగి నందయ్య, జున్ను రాజేందర్, తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కళ్లేపల్లి దుర్గయ్య, రమేష్ రావు,జలపతి రెడ్డి,మసర్తి రమేష్, చాంద్ పాషా, కొయ్యడ మహిపాల్, మ్యకల రమేష్, మన్సూర్, నిశాంత్ రెడ్డి, శైలేంద్ర రెడ్డి నేహాల్, భూక్యా సరళ, గోపి మాధవి,ధర రమేష్ బాబు, గోపి రాజిరెడ్డి, బీరం రాజేష్, నల్లా స్వామి రెడ్డి, బో గ సందీప్ పాల్గొన్నారు.



# మాజీ మంత్రి రాజేశం గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు బి ఆర్ కే భవన్‌లో కాలేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన సందర్భంగా, మాజీ మంత్రి వర్యులు, తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా కె. చంద్రశేఖర రావు రాజేశం గౌడ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం, ఆదర్శనగర్ ఎమ్మెల్యే కోటర్స్ లోని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో మాజీ శాసనమండలి సభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు మొహమ్మద్ అలీ ని, సిరిసిల్ల శాసనసభ్యులు మరియు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారిని, అలాగే బి ఆర్ ఎస్ కార్యకర్తలను కలవడం జరిగింది.ఈ సమావేశాలు పార్టీ నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని, సౌహార్దాన్ని మరింత బలోపేతం చేశాయి.

# ఘనంగా మన హక్కు మొదటి సంవత్సరం వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఇది మన హక్కు సమాచార పత్రిక డిజిటల్ మీడియా మొదటి సంవత్సరం వేడుకలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగరేణి ఆర్జీ 1 ఫారెస్ట్ మేనేజర్ బానోతు కరుణా నాయక్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు మాదాసు రామ్మూర్తి, దయానంద్ గాంధీ, వడ్డేపల్లి శంకర్, పర్లపల్లి రవి, జెవి.రాజు, ్చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పూర్ణ శ్రీనివాస్, శశిధరచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన హక్కు ్చెర్మన్ అండ్ ఫౌండర్ మేనేజింగ్ ్డెరెక్టర్ అండ్ ఎడిటర్ వడ్లకొండ వెన్నెల మహేందర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.

# పెద్దపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి బుధవారం సంబురాలు జరుపుకున్నారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఎన్నికవడంతో హర్షం చేస్తూ ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాసిపాక ప్రశాంత్, సతీష్, నవీన్, శివశంకర్, సన్నీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రజలను చల్లంగా చూడాలి

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి ప్రజలను చల్లంగా చూడాలని బొంపల్లి శ్రీరంగనాథ స్వామిని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు వేడుకున్నారు. పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో శ్రీ భూగోదా సమేత శ్రీ రంగనాథస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక నాయకులతో ఆలయంలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణ రావుని వేద మంత్రాల సాక్షి గా ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. ముందుగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ కి విచ్చేసిన వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గారు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి తో తేనేటి విందులో పాల్గొన్నారుఅనంతరం కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువలతో సన్మానించారు

# మంత్రి లక్ష్మణ్‌కు జగిత్యాల ఉద్యోగ జేఏసీ శుభాకాంక్షలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**



ఇటీవలే రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని బుధవారం జగిత్యాల జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా వాటి పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, అందరం సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పథకాలు విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్లు ఎండి. వకీల్, ఆనంద రావు, అమరేందర్ రెడ్డి, అరుణ, నాయకులు అమర్నాథ్ రెడ్డి, మహమూద్, సాహెద్ బాబు, రవీందర్, మమత, రాజేందర్, రవికుమార్, సుగుణకర్, మధుకర్, భువనేశ్వర్, ప్రమోద్, నారాయణ, వినోద్, గణేష్, రవి, నాగరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా వటసావిత్రి పూజలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



వటసావిత్రి వ్రతం చేయండం వలన సౌభాగ్యం అందుతుంది అనేది ఆచారం అధిక సంఖ్యలో మహిళలు మర్రి చెట్టు వద్ద పూజలు మర్రిచెట్టును త్రీమూర్తుల సంయుక్త స్వరూపంగా భావిస్తారు జగిత్యాల పట్టణంలోని పూరనిపేట లో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గల మర్రిచెట్టు వద్ద ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూరణచాంద్రాచారుల వేద పఠనాలతో పూజలు నిర్వహించారు ఈ వటసావిత్రి విశిష్టతను ఆచార్యులు వివరిస్తూఈ వ్రతం జ్యేష్ఠ పూర్ణమనాడు ఆచరిస్తాడు. జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి రోజునే ప్రదోషకాలంలో (రజనీముఖం) ఆరంభిస్తారు. త్రిమూర్తుల సంయుక్త స్వరూపంగా భావిస్తారు. మర్రిచెట్టు వేళ్ళు బ్రహ్మకు, కాండం విష్ణువుకు కొమ్మలు శివునికి నివాసస్థలాలు. ఈ వ్రతం రోజు సుమంగళులు వటవృక్షాన్ని పసుపు, కుంకుమలతో, అక్షతలతో పూజిస్తారు. వటవృక్షాన్ని పువ్వులతో అలంకరించి, గాజులు మొదలైన అలంకరణ సామాగ్రిని సమర్పించి ధూప, దీప, నైవేద్యాలతో పూజిస్తారు.తరువాత వటవృక్షం చుట్టూ 108 సార్లు ప్రదక్షిణలు చేసేటప్పుడు ముడిప్రత్తి నుండి వడికి తీసిన దారాన్ని వృక్షం చుట్టూ చుట్టుకుంటూ వెళ్తారు. వటవృక్షం యొక్క దీర్ఘాయుర్దాయంతో తమ భర్తల ఆయుష్షను బంధించడమే ఇలా దారం చుట్టడంలోని అంతరార్థంగా కన్పిస్తుంది. పూజ పూర్తయ్యాక ప్రతి స్త్రీ, ఐదుగురు సుమంగళుల నొసట బొట్టు పెట్టి గౌరవిస్తుంది. సౌభాగ్యం, సంతానవృద్ధి, సిరి సంపదల కోసం వటసావిత్రి వ్రతాన్ని ఆచరిస్తారు.చెప్పారు చుట్టు పక్క ప్రాంతాల ప్రజలే భక్తులు పాల్గొనారు.

## బస్టాండ్ కాలనీని సందర్శించిన డిజిఎం సివిల్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని గోదావరిఖని బస్టాండ్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని బుధవారం సింగరేణి ఆర్జీ 1 సివిల్ డిపార్ట్మెంట్ డిజిఎం దృష్టికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తీసికెళ్లారు. డిజిఎం సివిల్ వెంటనే బస్టాండ్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా డిజిఎం సివిల్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆఫీస్ బేరర్ సోహెల్, సివిల్ డిపార్ట్మెంట్ ఎఐటియుసి కార్యదర్శి దాసరి శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ బొల్లి శ్రీనివాస్, సివిల్ సూపర్ వైజర్ బక్కిరెడ్డి, వెంకటేష్‌తోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బండపల్లిలో ఘనంగా గంగమ్మ బోనాలు

చందుర్తి జూన్ 11 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం గంగమ్మ బోనాల పండుగ అత్యంత ఘనంగా జరిగింది, ప్రతి సంవత్సరం వర్షాకాలానికి ముందు సత్య గంగు పౌర్ణమి సందర్భంగా గంగమ్మ తల్లికి బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది, డప్పు చప్పులతో గంగమ్మ తల్లికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించారు, గంగ పుత్రులు కులవృత్తి అయిన వలలతో నృత్యాలు చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక గంగపుత్ర సంఘం నాయకులు పందిరి శ్రీనివాస్, పందిరి లక్ష్మణ్, సురేష్, నర్సయ్య, పల్లికొండ లచ్చయ్య, తోపారపు రాములు, పందిరి లచ్చయ్య, పోచయ్య, దత్తయ్య, కొండయ్య, సతీష్, మధు, నర్సయ్య, నరేష్ తోపాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## కంకర పరిచారు... తారుమరిచారు...

**అసంపూర్తి రోడ్లతో ప్రజల అవస్థలు**

**పనులు చేపట్టడంలో కాంట్రాక్టర్ల నిరక్ష ్యం**

**కాంట్రాక్టర్ల తీరుతో అధికారులకు తలనొప్పిరోడ్లు వేయాలంటూ ప్రజల వేడుకలు**

ములుగు, జూన్ 11, ప్రభాతవార్త :

అసంపూర్తిగా ఉన్న రోడ్ల కారణంగా ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. టెండర్ ద్వారా రోడ్డు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిరక్ష ్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజలకు శాపంగా మారింది. కాంట్రాక్టర్ల తీరుతో అధికారులకు సైతం తలనొప్పి తయారైంది. బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతున్నందున పనులు ఆలస్యంగా చేపడుతున్నామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నట్లు తెలుస్తుంది. ములుగు మండలంలోని కాసిందేవి పేట గ్రామంలో గతంలో ఉన్న బీటీ రోడ్డును తవ్వి వదిలేశారు. గత ఆరు నెలల నుండి గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పనులు చేపట్టాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. ములుగు మండలం జాకారం నుండి ఇంచన్ చెరువు పల్లి గ్రామానికి వెళ్లే నాలుగు కిలోమీటర్ల రోడ్డును కాంట్రాక్టర్ తవ్వి వదిలేశారు. అలాగే కేశవాపూర్ నుండి రాజేశ్వరరావు పల్లి కి వెళ్లే రోడ్డును సైతం రెండేళ్ల క్రితం తవ్వి కంకర పోసి రోలింగ్ చేయకుండానే వదిలివేయడంతో ఆ గ్రామాలకు వెళ్లే ప్రజలకు నరకం కనిపిస్తుంది. ఇప్పటికైనా కాంట్రాక్టర్ లు స్పందించి ప్రజల సౌకర్యం కోసం రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంతో అంగన్వాడి కేంద్రాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ పిల్లలకు పాఠశాల ప్రారంభానికి ముందు అవగాహన కల్పించడం, తల్లులకు గర్భవతులకు బాలింతలకు అంగన్వాడి సేవల ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యా పాఠాలు, రోజువారీ పౌష్టికాహారం, ప్రీస్కూల్ సిలబస్ గురించి సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగా లక్ష్మి ్మ, అంగన్వాడిలు నర్మద, పద్మ, అరుణ, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## మల్యాలలో అమ్మ మాట.. అంగవాడి బడి బాట

చందుర్తి జూన్ 11 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఐసిడిఎస్, అంగన్వాడి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అద్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, 3 నుండి 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు, ఇంటింటా తిరుగుతూ పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు, అంగన్వాడి కేంద్రాల్లో గుడ్డు తో బిర్యానీ అందించారు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఆంగ్ల బోదన జరుగుతుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు, కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమం అంగవాడి ఉపాధ్యాయులు జ్యోతి, మంజుల, సంధ్య, అనిత పిల్లల హల్లులు పాల్గొన్నారు

## దివంగత నేతకు ఘన నివాళులు స్వర్గీయ కుసుమ జగదీష్ సేవలు ఎనలేనివి

**వర్ధంతి సభలో బిఆర్ఎస్ నాయకులు తుమ్మమల్లారెడ్డి**

ప్రభాతవార్త ఏటూర్ నాగరం:

దివంగత నేత ములుగు జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్, ఏటూరు నాగారం జడ్పిటిసి, స్వర్గీయకుసుమ జగదీష్ రెండవ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల కేంద్రం లోనిబస్టాండ్ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ముందు ఏర్పాటుచేసిన దివంగత నేత స్వర్గీయకుసుమ జగదీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశఉద్యమంలో వారి సేవలను కొనియాడారు .ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి స్వర్గీయకుసుమ జగదీష్( జెడి) సేవలు ఏ నలేనివని కొనియాడారు .వారు చూపిన ప్రేమ ఆదరాభిమానాలను కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కునూరు అశోక్ గౌడ్, దన్నపనేనికిరణ్, లొటపెటలరాజేష్, గండేపల్లి నర్సయ్య ,కావిరిచిన్నికృష్ణ, రవితేజ, గట్టయ్య, రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## కెసిఆర్ ద్వారానే తెలంగాణ అభివృద్ధి

చందుర్తి, జూన్ 11: ప్రభాతవార్త:



కెసిఆర్ ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధించిందని, సమైక్య పాలకుల నిరక్ష్యానికి ఎడారిగా మారిన తెలంగాణను స్వరాష్ట్రంలో సస్యశ్యామలంగా మార్చిన ఉద్యమ నేత, అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య కొనియాడారు. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణ నేపథ్యంలో వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్షీ ్మనరసింహారావు ఆదేశానుసారం ఎల్లయ్య ఆధ్వర్యంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కోటి ఎకరాల మాగాణి లక్ష ్యంగా నూతన రాష్ట్రంలో ప్రపంచమే అబ్బుర పడేవిధంగా అనాదికాలంలోనే బృహత్తరమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తద్వారా రైతులకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతాంగంతో పాటు యావత్ తెలంగాణ సాగు ముఖచిత్రం గా మారిందని జాతీయ అంతర్జాతీయ గణాంక సంస్థలు వెల్లడించాలని ఉద్ఘాటించారు. సాగు, త్రాగు నీటిని ఇంటింటికీ అందించి ఘనత కేసిఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. అలాంటి ప్రజా నాయకుని పై నిందలు వేస్తూ విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన కేసీఆర్ ను బదనాం చేసే కుట్రలు మానుకొని ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా కమిషన్ విచారణలో కేసీఆర్ కడిగిన ముత్యంల బయటపడతాడని ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమై ప్రజల దృష్టిని మరలిచ్చేందుకు ఉద్యమ నేత కేసిఆర్ పై చేస్తున్న కుట్రలను యావత్ తెలంగాణ గమనిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ లు దప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు జువ్వాడి అనిల్ రావు, సంటి బాబు రావు, దుమ్మ అంజయ్య, మైనార్టీ సెల్ అద్యక్షుడు ఎండీ, ఇస్మాయిల్, బైరాగోని రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

## గెజిట్‌ను అమలు చేయకుండా నిరక్ష్యం

**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

బొగ్గు గని పెన్షన్ దారులకు కనీస నెల వారి పెన్షన్ వెయ్యి రూపాయలు పెరిగి సంవత్సరం గడిచినా ఇంత వరకు గెజిట్‌ను సిఎంపీఎఫ్ అధికారులు అమలు చేయకుండా, నిరక్ష ్యం వల్ల కనీస పెన్షన్ పొందేందుకు అర్హులైన చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు, వితంతువులు ఇబ్బందులకు గురవుతున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పెన్షన్ అందని అభాగ్యురాలు మంచిర్యాల జిల్లా భీమారం మండలంలో నివసిస్తున్న లింగం ప్రేమలత, ఈమె భర్త నరసింహ రెడ్డి సింగరేణిలో సుదీర్ఘ కాలం పని చేసి మరణించాడని, కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 ప్రకారం వితంతువులకు కార్మికునికి లభించే పెన్షన్ లో అరవై శాతం లెక్కించగా ప్రేమలత కు కోల్ మైన్స్ పెన్షన్ నెలకు కేవలం 744 రూపాయలు మంజూరై మే ,2011 నుంచి తీసుకుంటున్నారని, ఐతే భారత బొగ్గు మంత్రిత్వ శాఖ కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 ను సవరించి కనీస పెన్షన్ 350 స్థానంలో 1000 చెల్లించాలని మార్చి 2024 సంవత్సరంలోగెజెట్ ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో పనిచేసి పదవి విరమణ పొంది తర్వాత 1000 లోపు తీసుకునే విశ్రాంత కార్మికుల సంఖ్య దాదాపు 8349 మంది ఉన్నారని, కనీస పెన్షన్ 1000 రూపాయలకు పెరిగిందని తెలియని చాలా మంది విశ్రాంత కార్మిక కుటుంబాలు మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్నారని , అలాంటి వారికి సమాచారం లేకపోవడంతో వచ్చిన వెయ్యి లోపు పెన్షన్ ను పొందుతూ ఆర్థికంగా బాధపడుతున్నారని ఆయన అన్నారు. ఆ కోవలోనే వితంతు పెన్షన్ తీసుకుంటున్న లింగం ప్రేమ లత విషయం తనకు పెరిగిన కనీస పెన్షన్ వెయ్యి రూపాయలను ఇప్పించాలని కోరుతున్నదని , ఈ విషయమై సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన గోదావరిఖని లో ఉన్న కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజినల్ కమిషనర్ దృష్టి కి తీసుకెళ్ళిన మేరకు అయన వెంటనే స్పందించి పెన్షన్ ఫండ్ నోడల్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధన్ బాద్‌కు ఈమెయిల్ ద్వారా తేదీ 9, జూన్, 2025 న లేఖ రాశారని ఆయన పేర్కొన్నారు.

# సేంద్రీయ ఎరువు ద్వారానే సుస్థిరమైన దిగుబడులు సాధించవచ్చు

## -వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ ప్రముఖ శాస్త్రవేత్త డా.నాగభూషణం

*సంగెం, జూన్ 11, ప్రభాతవార్త*

సేంద్రీయ ఎరువు ద్వారానే సుస్థిరమైన దిగుబడులను సాధించవచ్చునని వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ ప్రముఖ శాస్త్రవేత్త డా.నాగభూషణం తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు తీసుకురావాలనే నేపథ్యంలోనే నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోనే ఆయా మండల కేంద్రంలో, ఆయా గ్రామాల్లో రైతులకు విస్తృత సమావేశాలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగానే సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామ ఏఈవో ఏ.సరిత ఆధ్వర్యంలో రైతుల విస్తృత సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ శాస్త్రవేత్త నాగభూషణం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వారు కూడా వ్యవసాయంలో మెలుకువలు పాటించాలని రైతులు ఎల్లప్పుడు ఒకే పంటపై ఆదారపడవద్దని ప్రతి సంవత్సరం పంట మార్పిడి చేసుకోవాలని రైతులు ఎక్కువ శాతం రసాయనిక ఎరువులపై ఆధారపడవద్దని అధిక దిగుబడులు రావడానికి సేంద్రీయ ఎరువులు వాడాలని సేంద్రీయ ఎరువు కోసం పూర్వ కాలం నాటి విధానాన్ని పాటించాలని పాడిపశువులు, గేదెలు ప్రతి రైతు పెంచుకోవడం అలవర్చుకోవాలని, వాటి ద్వారా ఉత్తమమైనటువంటి సేంద్రీయ ఎరువు లభిస్తుందని పూర్వ కాలం నాటి పద్దతితో పశువుల పెంట నల్ల రేగడిని భూముల్లో పోసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించడమే కాక ఆరోగ్యవంతమైన జీవనం గడుపుతారని ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా నాణ్యమైన దాన్యం లభిస్తుందని, దీంతో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని ఆయన సూచించారు. దీంతో పాటు నూతన వంగడాలు ఎంచుకోవాలని, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు అనేక రకాలైన కొత్త విత్తనాలు తీసుకురావడం జరుగుతుందని ఇందులో అధిక దిగుబడులు వచ్చే విత్తనాలను ఎన్నుకోవాలని, ముఖ్యంగా ఈ సారి వరి రకాలు వరంగల్ డబ్ల్యూజీఎల్ 44, డబ్ల్యూజీఆర్‌ఇ 121 కంది విత్తనాలు తీసుకురావడం జరిగినందున వీటిని రైతులు వాడుకొని అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆయన తెలిపారు. ప్రస్తుతం సంగెం మండలంలో 17 రెవిన్యూ గ్రామాలకు డబ్ల్యూజీఎల్ 44 వరి రకం 34 బస్తాలు, డబ్ల్యూయూజిఆర్‌ఇ రకం 121 కంది విత్తనాలు పంపిణి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వంగడాలు రాష్ట్రంలోని ప్రతి రెవిన్యూ గ్రామంలో ముందుగా అభ్యుదయ రైతులకు శాంపిల్‌గా వ్యవసాయ పరిశోధన సంస్థ ద్వారా ఉత్పత్తి చేసిన ఈ నూతన వంగడాలను అందించడం జరుగుతుందని తెలిపారు. వీరికి విత్తనోత్పత్తి పై వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎప్పటికిప్పుడు సలహాలు సూచనలు అందిస్తారని, ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామస్థాయికి తీసుకుపోయి ప్రతి రైతుకు నూతన వంగడం అందించడం జరుగుతుందని రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో విత్తన స్వయం సమృద్ధిగా అధికదిగుబడులు సాధించినప్పుడే తెలంగాణ రాష్ట్రం విత్తన పరిశోధన భద్రతలో దేశానికే ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేవ్వర్‌రావు ద్వారా ఈ నెల జూన్ 2వ తేదిన అధికారికంగా ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయాలు, వేరుశనగ, పచ్చజొన్న, ఆముదాలు, ఉలువలు, దనియాలు, పలు రకాలైనటువంటి పంటలు వేసినప్పుడే అధికదిగుబడులు వస్తాయని ఆయన సూచించారు. రైతులు ప్రతి సంవత్సరం మట్టి నమూన పరీక్షలు చేయించాలని మట్టి పరీక్ష సేవా కేంద్రాలు జిల్లాలోనే కృషి విజ్ఞాన కేంద్రం వద్ద అందుబాటులో ఉందని వీటిలో రైతులకు మట్టి నమూనాలు పరీక్షించి ఫలితాలు రైతులకు అందజేస్తారని ఈ ఫలితాల్లో నేల ఉదాసని, ఈసీ కార్బన్ పదార్థం, నత్రజని, బాస్వరం, పొటిషియం, ఎన్‌కేపి, సూక్ష్మ పోషకాలతో పాటు ఉప్పుతనం వంటి అంశాలపై మట్టి నమూనాలను పరీక్షించి వీటిపై రైతులకు అవగాహన కల్పిస్తారని సలహాలు సూచనలు చేశారు. పంటల మార్పిడి వల్ల పచ్చిరొట్టె ఎరువులు, కవర్ కాప్స్ వంటి పద్దతులను పాటించినట్లయితే భూమి సాంద్రత పెరిగి అధిక దిగుబడులు వస్తాయని ఆయన మరోసారి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ శాస్త్రవేత్త సంధ్యాకిషోర్, ఐసిఎఆ మామునూరు శాస్త్రవేత్తలు సౌమ్య, సంగెం మండల వ్యవసాయ అధికారి సిహెచ్ యాకయ్య, తదితర వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# గడువు లోపు ఆర్‌ఓబి పనులు పూర్తి చేయాలి

## -- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి) నిర్మాణ పనులను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించి గడువు లోపు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే అధికారులు, ఆర్‌ఓబి నిర్మాణ సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయంపై వాకబు చేశారు. ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణం



దాదాపు 10 ఏళ్లుగా మందకొడిగా సాగుతోందని, దీనివల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. నిర్మాణం కోసం సుమారు 70 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ పనులు ఇన్నేళ్లుగా జాప్యం అవుతున్నాయని తెలిపారు. ఇటీవల అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణ పనుల అలసత్వంపై సంబంధిత రైల్వే అధికారుల పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నెలరోజుల్లోపు ఉప్పల్ ఆర్‌ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే జెసిబి తో తామే కూల్చివేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి రైల్వే అధికారులను, కాంట్రాక్టర్ ను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు కరాటేలో నైపుణ్య శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ యాదయ్య

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

భారతదేశంలోనే కరాటే లో కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట పట్టణానికి చెందిన అరుదైన అనుభవం కలిగిన డాక్టర్ సుంకరి యాదయ్య మాస్టర్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో భాగంగా ఉచితంగా 35 మందిని ఉన్నతమైన స్థానంలో కరాటేలో ప్రావీణ్యం పొందే విధంగా సూచనలు, సలహాలతో పాటు కరాటే ను నేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ తిరుపతయ్య ఐడియాట్రిక్ స్పెషలిస్ట్, మాజీ బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దొడ్డే వేణుగోపాల్, మల్లయ్య, మహేందర్ తదితరులు ఈ ప్రోగ్రాంలో ఉన్నతమైన విద్యార్థులకు అర్హతకు సంబంధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథుల అందరికి డాక్టర్ యాదయ్య ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు.



# జాతీయ స్థాయి డాన్స్ పోటీలో ప్రతిభ ప్రదర్శించిన జమ్మికుంట విద్యార్థులు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

బుధవారం హన్మకొండ అంబేద్కర్ భవన్ లో మెగా కమల క్రాంతి వారి ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ లెవల్ కూచిపూడి డాన్స్ జూనియర్ సోలో విభాగంలో స్పెషల్ కన్సోలేషన్ అవార్డును చిన్నారి బాదెల జోష్విక, బాదెల యశస్విని గెలుచుకున్నారు. వీరు జమ్మికుంట జోష్విక నాట్య కళాక్షేత్రం తరపున పాల్గొన్నారు. వీరి గురువు స్వప్న లత బాదెల ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నృత్య దర్శకులు భాను అతిథిగా వచ్చి చిన్నారులకు అవార్డులను అందజేశారు.




# అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

*భీమదేవరపల్లి జూన్ 11 ప్రభాతవార్త:*

ములుకనూర్ లోఐదో అంగన్వాడీ కేంద్రం లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారులు పాటలు, నేర్చుకున్న పాఠ్యాంశాలను చెప్పారు. అంగన్వాడీ టీచర్ శోభారాణి అంగన్వాడీ పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు శాతాన్ని పెంచేందుకు అమ్మ మాటఅంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 05 సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు చదువుతో పాటు సరైన పోషణ ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్నారులు ఇష్టపడే పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారుల అసలైన బరువును అంగన్వాడీ టీచర్లు తెలియజేయాలన్నారు. అసలైన బరువు తెలిస్తే వాళ్లకు పౌష్టికాహారం ఎంత అందించవచ్చు అనేది తెలుస్తుందన్నారు. పిల్లల బరువు, ఎత్తు గురించి అంగన్వాడి టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. సమావేశం అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్ల పోశారు. ఇదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



## అమ్మ మాట  అంగన్వాడి బాట.



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ సుస్మిత మాట్లాడుతూ ఇందులో అంగన్వాడీ లో పిల్లలు నమోదు కావాలని అన్నారు.అంగన్వాడీ లో నే పిల్లలకు సంపూర్ణ వికాసం,అభివృద్ధి చెందుతారన్నారు.మన అంగన్వాడీ లో ఉచిత విద్యతోపాటు బుక్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అని తెలిపారు. ఆట,పాటలతో కూడిన విద్య ను బోధించడం జరుగుతుందని తల్లిదండ్రులు గమనించాలన్నారు.పిల్లల పౌష్టికాహారం,పెరుగుదల పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తల్లులు,అంగన్వాడీ టీచర్ లు తదితరులు పాల్గొన్నారు..

## రైతు సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం వల్ల రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ ఫారూక్ తెలిపారు. మండలములోని అనంతారం, నర్సక్కపేట గ్రామాలలో  బుధవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి.ఈ సందర్భంగా రైతులు వారి కున్న భూ సమస్యలపై ధరఖాస్తు సమర్పించారు. చట్టం యొక్క అవశ్యకత గూర్చి అధికారులు వివరించారు.ఏండ్ల తరబడి చిన్న చిన్న కారణాల వల్ల పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉందని అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, ఆర్ ఐ లు శశి, సంతోష్, విఆర్వో సింగారెడ్డి, సిబ్బంది మధు తదితరులు పాల్గొన్నారు.

## గర్జనపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలాంలోని గర్జనపల్లి గ్రామ డా.బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం  నూతన కార్యవర్గం బుధవారం రోజు ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా గజ్జెల ప్రశాంత్,ఉపాధ్యక్షులుగా గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య,కోశాధికారి మల్యాల జ్యోతి బా ఫూలే,కార్యవర్గ వర్గ సభ్యులుగా నలిమేటి రాములు, లింగంపల్లి శంకర్, సంకూరి ఆనందం, గజ్జెల భూమరాజు, దోమకొండ భూమరాజు, నగరపు దేవయ్య,సలహాదారులుగా గొర్రె రంజిత్ కుమార్, నలిమేటి నాగరాజు, నగరపు శోభ, మక్కపెల్లి లత, గుంటుకు నరేందర్, జుట్టు సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది



## జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన  జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు  జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ వివరించారు. బుధవారం సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్ర అధికారులతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పై సంబంధిత అధికారులతో  సమావేశం నిర్వహించారు.మన జిల్లాలో  పీ.ఎం.కే.ఎస్.వై క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను రెండు రోజుల గ్రౌండ్ ఇన్స్పెక్షన్ పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ , టెక్నికల్ టీం లకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.  అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పాత ప్రాజెక్టుల చివరి ఆయకట్టు పెండింగ్ పనులు  పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు.  ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సిరిసిల్ల జిల్లాలో  నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 85 శాతం ఆయకట్టు సృష్టించడం జరిగిందని అన్నారు. 333 కిలో మీటర్ల డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మించాల్సి ఉండగా 280 కిలో మీటర్ల పనులు పూర్తి చేశామని అన్నారు. 2008 రేట్ల ప్రకారం కాంట్రాక్టు ఉన్నందున పనులు చేపట్టెందుకు గుత్తేదార్లు ఆసక్తి చూపడం లేదని తెలిపారు .  పెండింగ్ ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ పూర్తి చేసేందుకు, పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఎస్సారెస్పీ



ప్రాజెక్టు తర్వాత  జిల్లాలో రెండవ పంట కూడా వరి  అధికంగా పండుతుందని అన్నారు.  డిసెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్టు చివరి ఆయకట్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని,  భూ సేకరణ, పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ప్యాకేజీ 9 క్రింద మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి టన్నెల్ , లిఫ్ట్ ద్వారా మలక్ పేట్ రిజర్వాయర్ నింపుతామని, వీటి కాల్వల క్రింద ఎల్లారెడిపేట, మరో 2 మండలాల సాగు నీరు అందుతుందని, ఇక్కడ పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలన్నారు.అనంతరం మిషన్ భగీరథ అధికారులతో జిల్లాలోని ముస్తాబాద్ మండలం కొండాపూర్, మోర్రాయిపల్లి గ్రామాలలో నీటి ట్యాంకులు, గ్రిడ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విధానాన్ని క్లుప్తంగా వారికి వివరించారు. నీటి సరఫరా వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , మిషన్ భగీరథ అధికారులు,  సంబంధిత  అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ డెమోలకు ఆహ్వానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ  జూనియర్ కళాశాలలో గంటల ప్రాతిపదికన పీజీటీ, టీజీటీ  పోస్టుల డెమో తరగతుల కోసం అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత బుధవారము ఒక ప్రకటనలో తెలిపారు.బోధనకు అర్హత కలిగిన అభ్యర్థులను క్రింది సబ్జెక్టులకు డెమో తరగతుల కోసం పిజిటి ఇంగ్లీష్, గణితం, భౌతిక శాస్త్రం, టీజీటీ నుండి ఇంగ్లీష్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. అభ్యర్థులు తమ అర్హతల పత్రాలు పీజీ, బి.ఎడ్ టెట్ తో పాటు, సంబంధిత సబ్జెక్టులో డెమో తరగతుల బోధనకు రావాల్సిందిగా కోరారు. ఆదర్శ జూనియర్ కళాశాల దమ్మన్నపేట  డెమో తరగతులు జరగనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు ఈనెల 12 నుండి 13 వరకు స్వీకరించనున్నట్లు వివరించారు. డెమో తరగతులు ఈనెల 16న ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు.  వివరాలకు ప్రిన్సిపాల్ 9885130905 ను సంప్రదించవలసినదిగా కోరారు.

## సమస్యల శాశ్వత పరిష్కారమే భూభారతి చట్టం

మిర్యాలగూడ. జూన్ 11 ప్రభాతవార్త

: రైతులు తమ భూములపై హక్కుల్ని కోల్పోకుండా చట్టపరంగా వారికి భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. భూభారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో బుధవారం దామచర్ల మండలం దిలావర్ పురం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూపొందించిన భూభారతి చట్టం రైతులకు వరం లాంటిద న్నారు.  గత ప్రభుత్వ హయాంలో ఉన్న ధరణి పోర్టల్ ద్వారా భూ సమస్యలు జఠిలమయ్యాయని, దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు . తెలంగాణ ప్రభుత్వం వీటి పరిష్కారానికి ఎంతో అధ్యయనం చేసి రూపొందించిన భూభారతి చట్టంలో అధికారాల వికేంద్రీకరణ, ట్రిబ్యూనల్స్ ఏర్పాటు తదితర సౌకర్యాలు కల్పన ద్వారా రైతుల భూ సమస్యలు సులభతరంలో పరిష్కారం అవుతాయన్నారు. చట్టంలోని పలు సెక్షన్లు, వాటి వివరాలను, కలిగే ప్రయోజనాలను వివరించారు. రెవిన్యూ సదస్సులలో ప్రజాస్పందన విశేషంగా ఉందన్నారు. అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




సిరిసిల్ల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో అనుమతి లేకుండా పుస్తకాలను అమ్ముతున్నారని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు అన్నారు. బుధవారం  శ్రీ చైతన్య పాఠశాలలో అక్రమంగా బుక్కులు అమ్ముతున్నారని పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠ్యపుస్తకాలను పాఠశాలలను అమ్ముతూ పాఠశాల సమీపంలోని గోదాంలో నుండి తల్లిదండ్రులకు పుస్తకాల అమ్ముతున్నారన్నారు. గోదాంకు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారం చేస్తున్నారన్నారు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పుస్తకాలను అధిక ధరలకు అమ్ముతూ సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు పాఠశాల చేరుకొని ఏబీవీపీ నాయకులను అరెస్టు చేశారు. టౌన్ జాయింట్ సెక్రెటరీ రుద్రవీణ ధనుష్ కార్యకర్త పూజా కార్తీక్ పులి రంజిత్. వినయ్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త

మండలంలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన సోమ బుచ్చి రెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో వైద్య సహాయం కోసం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ తదితరులు పాల్గొన్నారు.